మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
1
నవతెలంగాణ
గురువారం 03 ఆగస్టు 2023

## ఛలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

గురుకుల టీచర్లు ఈనెల 5న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని మైనార్టీ రెసిడెన్షియల్, మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలను బుధవారం సందర్శించి ఛలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 6 మేనేజ్మెంట్లలో ఉన్న గురుకుల ఉపాధ్యాయులందరికీ పారిటీ స్కేల్స్ వర్తింపజేయాలన్నారు. అన్ని సొసైటీలలో ఏకరూప పాలన అమలు చేయాలని, బదిలీలు- పదోన్నతులు కౌన్సిలింగ్ షెడ్యూల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై పని భారం- మానసిక ఒత్తిడి తగ్గించాలన్నారు. 12 నెలల వేతనం ఇవ్వాలని, అన్ని పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో




టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు ఆర్, సింహాచలం, మోసిన్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగం రావడం లేదని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-చిన్నకోడూరు




ఉన్నత విద్యనభ్యసించిన ఓ యువకుడు ఉద్యోగ రావడం లేదని మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నడు. ఈ ఘటన చిన్నకోడూరు మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. చిన్నకోడూరు ఎస్ఐ సుభాష్ గౌడ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎడ్ల ఉపేందర్ రెడ్డి బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. తోటి మిత్రులు ఉద్యోగం చేస్తూ జీవితాన్ని గడుపుతున్నారని.. తనకు ఏ ఉద్యోగం లభించడం లేదని మనస్తాపంతో జీవితం పై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతు ని తండ్రి లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## నారాయణఖేడ్ ఎస్సైగా విద్యా చరణ్‌రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఖేడ్ మండల ఎస్సైగా విద్యా చరణ్ రెడ్డి నియమితులయ్యారు. అంతకుముందు విధులు నిర్వ హించిన ఎస్సై ఏడుకొండలుకు సీఐగా పదోన్నతి రావడ ంతో.. ఆయన స్థానంలో విద్యా చరణ్ రెడ్డి ఖేడ్‌కు వచ్చారు.

## కలుషిత నీటిపై ఫిర్యాదు.. అధికారుల పర్యటన



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నల్లాల ద్వారా మిషన్ భగీరథలో భాగంగా కలుషితనీరు వస్తుందంటూ గ్రామపంచాయతీ సర్పంచ్ అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి బృందం ఎస్సీ కాలనీ వాసులతో కలిసి అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన అధికారులు ఎంపీడీవో రాములు, డీఈ శ్రీనివాస్, ఏఈ ధరణి బృందం సర్పంచ్, పాలకవర్గం ప్రతినిధులు, సిబ్బందితో కలిసి బుధవారం జిన్నారం ఎస్సీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా.. నల్లాల ద్వారా ఇంటింటికి వచ్చే వాటర్‌లో కలుషితపు నీరు రావడం ప్రధానమైన సమస్యగా మారిందంటూ అధికారులకు స్థానికులు సమస్య తీవ్రతను వివరించారు. దీంతో వారు ఇంటింటికి తిరిగి సమస్యను సాధ్యంగా తెలుసుకున్నారు . సమస్య పరిష్కార నేపథ్యంలో పరిష్కరించడానికి ప్రతీ ఇంటి నుండి వాటర్‌ను సేకరించి నర్సాపూర్ ల్యాబ్‌కు పంపించారు. ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన వెంటనే తగిన చర్యలు చేపడతామని అధికారులు ప్రకటించారు.

## స్థానికులకు టికెటిస్తే.. అందరం కలిసి గెలిపిస్తాం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గంలో చాలామంది దళితులు, విద్యావేత్తలు, మేధావులు ఉన్నారుని.. అలాంటివారికి ఎవరికైనా టికెట్ ఇస్తే అందరం కలిసి గెలిపిస్తామని సీడీసీ చైర్మెన్ ఉమా కాంత్ పాటిల్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడ ుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలోని దళితులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి టికెట్ ఇవ్వొద్దని మంత్రి హరీశ్‌రావు దృష్టికి కూడా తీసుకువెళ్లామన్నారు. ఇందుకు మంత్రి కూడా సానుకూలం గా స్పందించి.. స్థానికులకే టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.

ట్రైడెంట్ చక్కర పరిశ్రమలో ఈ యేడు గాడించేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నామని.. యజమాన్యం మొండిగా వ్యవహరించడంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎంఆర్ఎఫ్ కార్మికులకు మంత్రి హరీశ్‌రావే న్యాయం చేస్తారన్నారు. ఈ విషయమై కార్మికులు కూడా గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. రాములు యాదవ్ మంత్రి హరీశ్‌రావు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పరిణామం కాదన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం అని.. అందుకోసమే ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి నాయకులు మహమ్మద్ తాజుద్దీన్, నాయకులు మోహన్ రెడ్డి పర్వేజ్ మచ్చేందర్ బాబి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు బాగు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టి బాగు చేయాలని కోరుతూ స్థానిక ఆటో యూనియన్ అధ్యక్షులు, బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు వి.వరప్రసాద్‌రెడ్డితో కలిసి ఆటో యూనియన్ నాయకులు బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాల కారణంగా జ్యోతి థియేటర్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు, ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే ఈ రోడ్డుకు మరమ్మతులు నిర్వహించి బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ.. ధ్వంసమైన రోడ్లను త్వరలోనే గుర్తించి మరమ్మత్తులు చర్యలను చేపట్టి సమస్యను పరిష్కరిస్తామన్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్.ఓ- శ్రీధర్, ఆటో యూనియన్ నాయకులు నాగిరెడ్డి, రాంచంద్రారెడ్డి, నందు, శంకర్, కృష్ణ, మధు, రాకేష్, రాజు, గౌతమ్ పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) నుంచి గణపతి బహిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్, రూరల్

సీపీఐ(ఎం) రాజకీయ విధానాలకు భిన్నంగా వ్యవహరించినందుకు నాగిల్‌గిద్ద శాఖ కార్యదర్శి గణపతిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు పార్టీ నారాయణఖేడ్ ఏరియా కమిటీ కన్వీనర్ చిరంజీవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గణపతి ఏరియా కమిటీ, పార్టీ సభ్యత్వం, అనుబంధ సంఘాల నుంచి కూడా బహిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఇకనుంచి సీపీఐ(ఎం)కి గానీ, దాని అనుబంధ సంఘాలతో గానీ గణపతికి ఎటువంటి సంబంధం లేదన్నారు.

## నిరుపేలకు అండగా సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-పటాన్‌చెరు



నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తున్నదని పటాన్ చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు ఎంపీపీ కార్యాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.14 లక్షల 50 వేల విలువైన చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఎంపీడీవో బన్సీలాల్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు ఉపేందర్, లక్ష్మణ్, నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అంతిరెడ్డి, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, నాయకులు కుమార్, గోపాల్, లక్ష్మణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో మరణించిన దంపతుల పిల్లలకు అపన్నహస్తం



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని బీడకన్నె గ్రామంలో విద్యుద్ఘాతంతో ఇటీవలే దంపతులిద్దరూ మరణించిన విషయం విధితమే. బహుజన్ సమాజ్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ సిద్దు రావణ్ బుధవారం మృతుల కుటుంబాన్ని పరామర్శించి అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలకు ధైర్యం చెప్పారు. అంతేకాకుండా ఆడపిల్లకు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని కల్పించి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బీఎస్పీ నాయకులు ఇస్సాం, బాబురావు, రాజు, ప్రదీప్ ,యాదగిరి ,మోజెస్ ,బన్నీ ,అరుణ్ గోపాల్ , సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి.. సభాపర్వం

- నేటి నుంచి వర్షాకాల సమావేశాలు
- ఉమ్మడి మెదక్ నుంచి మూడు పార్టీల ప్రాతినిధ్యం
- అభివృద్ధి, సంక్షేమంపై.. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫోకస్
- ప్రభుత్వ వైఫల్యాలపై రఘునందన్ గురి
- జగ్గారెడ్డికి కాంగ్రెస్ నుంచి అకాశం వస్తుందా..?
- చివరి సమావేశాల్లోనైనా అధక్షా అనండీ..
- నియోజకరవ్గ సమస్యల్ని లేవనెత్తండయ్యా..!

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర శాసనసభా వర్షాకాల సమావేశాలు నేటి(గురువారం) నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లు కావస్తున్నందున ఇవే చివరి సమావేశాలు కానున్నాయి. ఉదయం 11.30 గంటలకు ఉభయ సభల సమావేశాలు ప్రారంభంకానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించేందుకు ఫోకస్ పెట్టింది. సభా నాయకుడుగా ఉన్న సీఎం కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి అయిన తన్నీరు హరీశ్‌రావు ఇద్దరు కూడా ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే విపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు ఇక్కడి నుంచే ఉన్నారు. విపక్ష సభ్యులు ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెట్టేందుకు గురిపెట్టారు. చివరి సమావేశాలు కావడంతో ఉమ్మడి జిల్లాకు చెందిన ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సారైనా సభలో తమ నియోజకవర్గ సమస్యల్ని ప్రస్తావిస్తారో లేదో చూడాలి.

### అభివృద్ధి, సంక్షేమంపై ఫోకస్

రాష్ట్ర ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, వివిద రంగాల్లో సాధించిన ప్రగతి, వివిద వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఫోకస్ పెట్టనుంది. మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను కూడా చర్చకు రానునాయి. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ముఖ్య మంత్రి చంద్రశేఖర్‌రావు, ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు సభలో కీలకం కానున్నారు. ప్రభుత్వ పరంగా ప్రజలకు చెప్పాల్సిన విషయాల్ని సీఎం ఫోకస్ చేస్తే విపక్షాల ప్రశ్నలకు ధీటైన సమాధానాలు చెప్పి తిప్పికొట్టే పనిలో హరీశ్‌రావు ఉండనున్నారు. ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సభలో చర్చకు తెచ్చి రైతు వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్‌ను జనంలో దుస్మన్ చేయనున్నారు. బీజేపీ, కాంగ్రెస్ సభ్యులు లేవనెత్తే వివిద ఆంశాలపై చర్చ సంద ర్భంగా సీఎం, హరీశ్‌రావు, కేటీఆర్ సెంటర్ పాయింట్‌గా శాసన సభా సమావేశాలు జరిగే పరిస్థితి ఉంది. దళిత బంధు, బీసీ, మైనార్టీలకు లక్ష ఆర్థిక సాయం, వ్యవసాయ రంగం లో వచ్చిన మార్పులు, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతిని సభలో వివరించే ఛాన్స్ ఉంది.

### వైఫల్యాలపై విపక్షాల దృష్టి

విపక్షాలు బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై దృష్టి పెట్టనున్నాయి. బీజేపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు గాను రాజా సింగ్ సస్పెండ్ అయ్యారు. ఇక ఈటెల రాజేందర్, రఘు నందన్‌రావు సభలో మాట్లాడే అవకాశముంది. అందులో ఉమ్మడి మెదక్ నుంచి రఘునందన్‌రావు సభలో మాట్లా డారు. వరంగల్ వరదలు, రాష్ట్రమంతటా పంట నష్టం, డబుల్ బెడ్ రూం ఇళ్ల సమస్య, ఇతర అమలు కాని హామీలను సభలో ప్రస్తావించనున్నారు. అదే విధంగా దుబ్బాక నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో పెండిం గ్‌లో ఉన్న భూ నిర్వాసితులు, డబుల్ ఇళ్లు, పంట నష్టపరిహారం వంటి అంశాలు చర్చకు రావచ్చు. కాంగ్రెస్ నుంచి తూర్పు జగ్గారెడ్డి కూడా ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. గత సమావేశాల్లో సంగారెడ్డి వరకు మెట్రో ఇతర కొన్ని సమస్యలు చెప్పినా ప్రభుత్వం బాగానే పనిచేస్తుందని కితాబి చ్చారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్‌లో యాక్టీవ్‌గా లేనందున అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాల్సి వస్తే ప్రభుత్వాన్ని టార్గెట్ చేయకపోవచ్చు. ఇస్నాపూర్ వరకు మెట్రో లైన్ విస్తరణకు ఆమోదం వచ్చినందున సీఎంకు జగ్గారెడ్డి ధన్యవాదాలు చెప్పే అవకాశముంది. సంగారెడ్డి వరకు పొడిగించాలని డిమాండ్ చేస్తారా..? లేదా చూడాలి.

### చివరి సమావేశాలు

2018 ఎన్నికల తర్వాత ఏర్పడిన ప్రభుత్వం ఐదేళ్ల గడువు పూర్తికావస్తున్నందున ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలు కానున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి 11 మంది ఎమ్మెల్యేలున్నారు. వీరిలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు ఉన్నారు. వీరితో పాటు ఎమ్మెల్యేలుగా దుబ్బాక నుంచి బీజేపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు, సంగారెడ్డి నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి అందోల్ క్రాంతికిరణ్, నారాయణఖేడ్ నుంచి భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరు నుంచి మహిపాల్‌రెడ్డి, జహీరా బాద్ నుంచి మాణిక్యరావు, నర్సాపూర్ నుంచి మదన్‌రెడ్డి, హుస్నాబాద్ నుంచి సతీష్‌కుమార్ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీలుగా శేరి సుభాష్‌రెడ్డి, యాదవరెడ్డి ఉన్నారు. వీరంతా కూడా గత ఐదేళ్ల కాలంలో కొందరు అసెంబ్లీలో వివిద సందర్భాల్లో మాట్లాడారు. కొందరు మాట్లాడే అవకాశం లేక సీఎం, మంత్రుల ద్వారా పనులు చేయించుకున్నారు. ఉమ్మడి జిల్లాలో 5 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. రూ.5 కోట్ల వరకు పరిహారం ఇవ్వాలి. ఆయా నియోజకవర్గాల్లో నిర్వాసితుల సమస్యలున్నాయి.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి







నవతెలంగాణ-రాయపోల్,మిరుదొడ్డి,గజ్వేల్,హవేళీఘనాపూర్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఉమ్మడి జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. 28 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ.. ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కార్మికులు సమ్మె ఆపబోరని.. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు.

రాయపోల్ మండల కేంద్రంలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, మిరుదొడ్డిలో జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, గజ్వేల్‌లో జిల్లా నాయకులు వెంకటాచారి, హవేళీఘనపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ మెదక్ జిల్లా కోశాధికారి నర్సమ్మ పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడారు. పంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మనెంట్ చేయాలన్నారు. జీ.వో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అధికారుల ప్రజాప్రతినిధుల పర్యటనలో సమావే శాల్లో డప్పులు కొడుతూ నిరసన వ్యక్తం చేస్తామని ప్రభుత్వా నికి హెచ్చరించారు. ప్రస్తుతం అనేక గ్రామాల్లో రూ.5 వేల నుంచి 8 వేలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని అనేక గ్రామాల్లో 6 నుంచి 8 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. 11వ పీఆర్సి ప్రకారం రూ.19,500 వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, రూ.10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిం చాలన్నారు. చట్టబద్ధంగా జరుగుతున్న సమ్మెపై అధికా రులు, ప్రజా ప్రతినిధుల వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాయపోల్‌లో జేఏసీ చైర్మెన్ కృష్ణమూర్తి, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ రాయపోల్ మండలాధ్యక్షులు భరత్, కోశాధికారి బాలరాజు, ఏళ్లం, నరసయ్య, ఎల్లవ్వ, లక్ష్మి, మిరుదొడ్డిలో సీఐటీయూ మండల కన్వీనర్ అంజయ్య, కార్మికులు సురేందర్, చంద్రయ్య, శ్యామల, పర్శరములు, గజ్వేల్‌లో పం చాయతీ యూనియన్ నాయకులు మహాలక్ష్మి స్వామి శ్రీని వాస్, సాయిలు, నాగరాజు, నరసింహులు యాదగిరి, సాయిలు, హవేళీఘనపూర్‌లో మండల నాయకులు ప్రవీణ్, పోచయ్య, సిద్దయ్య, బూదయ్య,మరియమ్మ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



### హుస్నాబాద్‌లో బోనాలు చేస్తూ..

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్మికులు పట్టణంలోని పోచమ్మ తల్లికి , ఎల్లమ్మ తల్లికి , పెద్దమ్మ తల్లికి బోనలు చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు విన్నూత నిరసన చేశారు. 28 రోజులుగా కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వ పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు గంగారపు దుర్గయ్య, ఉపాధ్యక్షులు కాసర్ల సదానందం , ప్రధాన కార్యదర్శి వెముగంటి మహేందర్ , సహాయ కార్యదర్శి సిరికొండ సంపత్, కోశాదికారి సాదుల వెంకటేషం , ప్రచార కార్యదర్శి వెన్న అనిల్ , కార్యవర్గ సభ్యులు బత్తుల తిరుమల, నర్సవ్వ కార్మికులు పాల్గొన్నారు.

### ఉరి తాళ్లతో జీపీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-నంగునూరు

గత 28 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో.. నంగునూరు మండల పరిషత్తు కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ఉరితాళ్లతో బుధవారం సమ్మె చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ప్రైవేటు వర్కర్లు, సిబ్బంది హాజరయ్యారై.. కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. జిల్లా జేఏసీ నాయకులు దేవులపల్లి రాజమౌళి 24 పంచాయతీల తరుపున చేతులు ఎత్తి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇకనైనా న్యాయమైన కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఆంజనేయులు, అశోక్, వెంకట్ నర్సు, మండలంలోని కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### దౌల్తాబాద్‌లో వంటావార్పు...

నవతెలంగాణ-దౌల్తాబాద్

సమస్యలను పరిష్కారించాలని గ్రామపంచాయతీ కార్మికులు గత కొన్నిరోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం ఉలుకు, పలుకు లేకపోవడం బాధాకరంగా ఉన్నదని సఫారీ కార్మిక సంఘం అధ్యక్షుడు బోటుక రాములు అన్నారు. సమ్మెలో భాగంగా బుధ వారం వంటావార్పు చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. సమస్యలు పరిష్కరిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సపాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



### చెవులు మూసుకొని..




నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా 28వ రోజైనా బుధవారం చెవులు మూసుకొని వినూత్న రీతిలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ వేతనాలు పెంచేంతవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు దేవలక్ష్మి,సురేష్,రవి,కుమార్,ఏసు, మైసయ్య,వెంకట్,రాజశేఖర్, ఎల్లం,నాగవ్వ,తదితరులు పాల్గొన్నారు.

## 1.40 కిలోల ఎండు గంజాయి పట్టివేత

- ఇద్దరు కామారెడ్డి జిల్లా వాసుల రిమాండ్
- ద్విచక్ర వాహనం, మొబైల్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ నరేందర్ గౌడ్



నవతెలంగాణ-మెదక్

1.40 కిలోల ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకుని.. రిమాండ్‌కు తరించారు. ఈ సంఘటన మెదక్ జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది. మెదక్ ఎక్సైజ్ కార్యాలయంలో ఈఎస్ రజాక్ ఆదేశాల మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ నరేందర్ గౌడ్ వివరాలు వెల్లడించారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం నేరెళ్ళ గ్రామానికి చెందిన జవహర్‌సింగ్, ధరవత్ శ్రీనివాస్‌లు అనే ఇద్దరు వ్యక్తులు 1.40కిలోల గంజాయిని ద్విచక్రవాహనంపై మెదక్ పట్టణానికి తరలిస్తుండగా.. మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండలం పోచమ్మరాల్ శివారులో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి గంజాయితోపాటు ద్విచక్ర వాహనాన్ని, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అయితే గంజాయిని ఎవరికి సరఫరా చేస్తున్నారనే విషయం తెలియలేదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో హెడ్ కానిస్టేబుళ్లు చంద్రయ్య, ఎల్లయ్య, కానిస్టేబుల్స్ రాజు, రవి, నరేష్, నవీన్, హరీష్, యశోద ఉన్నారు.

## 'మహాపడవ్'ను జయప్రదం చేయాలి

- 'క్విట్ ఇండియా' తరహాలో కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించి మోడీకి గుణపాఠం చెప్పాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9, 10 తేదీల్లో కలెక్టరేట్‌ల ఎదుట జరిగే మహాపడవ్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో బుధవారం సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను నాశనం చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నదన్నారు. మోడీ విధానాలతో దేశానికి పట్టిన దరిద్రం పోవాలంటే కార్మికులు కదం తొక్కాలన్నారు. స్వతంత్రం కోసం క్విట్ ఇండియా ఉద్యమం తరహాలో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించి మోడీకి గుణపాఠం చెప్పాలని పిలుపు



నిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని, మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను నశించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈనెల 9, 10 తేదీల్లో కలెక్టరేట్‌ల వద్ద జరిగే మహాధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్ జి. సాయిలు, నాయికులు రాజయ్య, పాండురంగారెడ్డి, యాదగిరి, నరసింహ రెడ్డి, ప్రవీణ్, మహిపాల్, మాధవి, బాబురావు, సత్తయ్య వంశీ, అనంతరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జావలిన్ త్రో జిల్లాస్థాయి ఎంపికలు

- 30 మంది రాష్ట్ర స్థాయికి ఎంపిక
- ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియం-2లో జావలిన్ త్రో జిల్లా సాయి ఎంపికలను ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 7న వరంగల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, మధుసూదన్ జాయింట్ సెక్రెటరీ రాజేందర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస్ రావు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ రమేష్, మాధవరెడ్డి, పీడీ పీఈటి లు శ్యామ్, మధు, మహిపాల్, దేవేందర్ రెడ్డి, రవి, రూపేందర్, సుమన్ తెలిపారు. అండర్ 14 , 16, 18, 20 మెన్ అండ్ ఉమెన్ అన్ని కేటగిరీలో మొదటి స్థానాలు వచ్చిన వారు ఎంపికయ్యారన్నారు. జావలిన్ త్రోలో 10 మంది, 100 మీటర్స్‌లో 10 మంది, 400 మీటర్స్‌లో 10 మంది చొప్పున మెదక్ జిల్లా నుండి 30 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు చెప్పారు.





గ్రాస్ కటింగ్ మిషన్ ప్రారంభం..

జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ అవుట్ డోర్ స్టేడియంలో ఫుట్ బాల్ క్రీడా మైదానంలో పెరిగిన గడ్డిని తొలగించడానికి గ్రాస్ కటింగ్ మిషన్స్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మిషన్స్‌ను జాగ్రత్తగా భద్రపరచడంతో పాటు చక్కగా వినియోగించుకోవాలని ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చూడాలని సూచించారు. మెదక్ నుండి తరలివెళ్లిన అథ్లెటిక్స్ సెంటర్ తో పాటు కొత్తగా ఫుట్బాల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర మరియు జాతీయస్థాయి క్రీడాకారులు నిత్యం శిక్షణ పొందేందుకు వసతి గృహాలను సైతం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సంఘం సభ్యులు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంగం సభ్యులు, జిల్లా జూడో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జుననగర్ కాలనీలో సుమారు రూ.50 లక్షలు విలువ చేసే సీసీరోడ్డు పనులకు కార్పొరేటర్ పుష్ప నగేష్ బుధవారం శంకుస్థాపన చేశారు. రెండు నెలల క్రితం వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ వలన రోడ్ మొత్తం గుంతలమయం అవ్వడంతో కాలనీ వాసుల కోరిక మేరకు సీసీ రోడ్‌ను కార్పొరేటర్ మంజూరు చేయించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు నాణ్యతగా తొందరగా కాంట్రాక్టర్లు పూర్తి చేయాలని కార్పొరేటర్ సూచించారు. అనంతరం కాలనీ లో ఉన్న సమస్యల



గురించి ఇంటి ఇంటికి తిరిగి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు

నవతెలంగాణ-జహీరాబాద్



మొగుడంపల్లి మండలంలోని గడీమల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ శిరీష, భరత్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, ఎజాజ్, న్యాల్‌కల్ మండలంలోని రాంతీర్థ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ చెంద్రమ్మ, విజయ్, ఉప సర్పంచ్ నిఖిల్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, బీఆర్‌ఎస్ నాయకులు వై.నరోత్తం ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో బుధవారం చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై బీఆర్‌ఎస్‌లో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐడిసి చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, నాయకులు సయ్యద్ మసూద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## అల్గోల్ గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని అల్గోల్ గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే) కోహీర్ వైద్య బృందం డాక్టర్ జి. నరేంద్రబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సర్వరాజ్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య పరీక్షలు చేపట్టినట్టు ప్రిన్సిపాల్ కే.ఎస్.జమీల్, జే. రాములు తెలిపారు. విద్యార్థులందరూ మంచి ఆరోగ్యంతో ఉన్నట్లు నిర్ధారించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మంచి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సూచనలు విద్యార్థులకు వివరించారు. నిత్యం వ్యాయామం, యోగ ధ్యానం, మెడిటేషన్ చేయడం ద్వారా చక్కని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని డాక్టర్ జి .నరేంద్రబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు మేరీ, ఫార్మసిస్ట్ అఖిల, స్టాఫ్ నర్సు ఇమ్రాన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్, సాగర్, డిప్యూటీ వార్డెన్ సమీయుద్దీన్ పీఈటీ అనిల్, ఖాసీం, లెక్చరర్లు నసిరుద్దీన్, భవాని, పవన్, సిద్దప్పతోపాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశం గుప్త కుమారుడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్



మండలంలోని ర్యాకల్ గ్రామానికి చెందిన పాత్రికేయులు వెంకటేశం గుప్త కుమారుడి మొదటి పుట్టిన రోజు వేడుకలను ఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మాజిద్, సంధ్యారాణి రామకృష్ణ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్, మున్సిపల్ బీఆర్‌ఎస్ మైనారిటీ అధ్యక్షులు గౌస్ చిస్తి తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్‌తో విద్యార్థుల భవిష్యత్తు భేష్



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చేదిద్దాలన్న లక్ష్యంతో టాస్క్(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్) ద్వారా వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికుమార్ అన్నారు. టాస్క్ శిక్షణా శిబిరాన్ని బుధవారం ప్రారంభించి.. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అకాడమిక్ విద్యతో పాటు నైపుణ్య శిక్షణ ఎంతో అవసరమన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని ఆచార్య డిగ్రీ కళాశాల జహీరాబాద్‌లో టాస్క్ ఆధ్వర్యంలో రెండ్రోజుల నైపుణ్య శిక్షణను నిర్వహించడం జరిగిందన్నారు. దాంట్లో భాగంగా విద్యార్థులకు ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ పైన అవగాహన కల్పించినట్టు చెప్పారు. దీనితో విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు సులువు అవుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరికుమార్ తెలిపారు. అదేవిధంగా ట్రైనర్ టి వెంకటేష్ విద్యార్థులకు పోటీ పరీక్షల్లో ఎలా విజయం సాధించాలో మెలుకువలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ బి.నర్సింలు అదేవిధంగా కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మోకాళ్లపై నిలబడి పంచాయతీ కార్మికుల నిరసన

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేటలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండల పరిధిలోని జిపి కార్మికులు బుధవారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు వీరేశం, గంగా రాములు, సత్యయ్య, లక్ష్మయ్య, సామెల్ సాయిలు, సత్తయ్య, సుకుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పుల్కల్ : తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులు మోకాళ్లపై నిలబడి బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమింపబోమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివశంకర్, కార్మికులు శోభ, పద్మారావు, విజయ్ కుమార్, కృప, వరం దుర్గారావు, శ్రీనివాస్, శంకర్, సుందరయ్య, ఎల్లయ్య, పార్వతమ్మ, శాంతమ్మ లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు

నవతెలంగాణ-జోగిపేట





విద్యారంగ సమస్యలు పరిష్కారానికి, ఎన్ఈపి -2020 రద్దు చేయాలని చేపట్టిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టులు చేయడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. (ఎన్ఈపీ-2020) నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలకు అప్పుచెప్పి పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడం ఏ రకంగా వికాస్ న్యాయం అవుతుందో కేంద్ర ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేసి, కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని రాష్ట్రాలపై చలంయించటం ఎంత వరకు న్యాయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు ప్రవీణ్, అఖిల్, అనిల్, వినయ్, మహేష్ పాల్గొన్నారు.

## మంత్రిని విమర్శించే స్థాయి రాములు యాదవ్‌కు లేదు



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును విమర్శించే నైతిక హక్కు గానీ స్థాయి గానీ ఉగ్గేల్లి రాములుకు లేదని మాజీ కౌన్సిలర్లు రాములు నేత, మోతీరాం, అబ్దుల్లా, మహమ్మద్ జహంగీర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇది వరకు ఉన్న పార్టీల్లో రాములు ఉన్న రాజకీయ ప్రస్థానం ఏ పాటిదో ప్రజానీకానికి తెలుసన్నారు. రాములకు ఓ అడ్రస్ ఇచ్చిందే బీఆర్‌ఎస్ అని అన్నారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి జనరల్ రిజర్వేషన్ కావడంతో ఆయన్ను మండలాధ్యక్షుడిగా చేయా లనే ఉద్దేశంతో.. తన గ్రామం రిజర్వేషన్ అయినప్పటికిని వేరొక గ్రామం నుంచి ఎంపీటీసీగా టికెట్ ఇచ్చి బీఆర్‌ఎస్ ఆదరించిందన్నారు. అది మర్చిపోయి తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం దుర్మార్గమన్నారు. ఎంఆర్ఎఫ్‌లో కార్మిక నాయకుడిగా పోటీ చేస్తూ మంత్రి హరీశ్‌రావు మద్దతు కోసం ఆయన కాళ్లావేళ్ల పడడంతో మంత్రి మద్దతు ఇచ్చారన్నారు. ఉగ్గేల్లి రాములు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## సబ్సిడీ గొర్రెల పరిశీలన

నవతెలంగాణ-ఝరాసంగం



సబ్సిడీ కింద అందించిన గొర్రెలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటున్నారా లేదా అని అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ మల్లేశ్వరి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం వసంతకుమారి, బుధవారం మండల పరిధిలోని గుంత మర్పల్లి గ్రామ శివారులో లబ్ధిదారులతో మాట్లాడి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సబ్సిడీ గొర్రెలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏడి డాక్టర్ ప్రభాకర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ సునీల్‌దత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల ఉత్తమ బోధనకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో తొలి మెట్టులో భాగంగా మౌలిక భాషా, గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్టు ఒమండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. తెలుగు, గణితం, ఆంగ్లం విషయాల్లో రెండ్రోజులపాటు శిక్షణ ఇస్తారన్నారు. ఉత్తమ బోధనకు, విద్యార్థుల తరగతి వారిగా కనీస సామర్థ్యాలు సాధించడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుం దన్నారు. సదాశిపేట మండలంలో 177 మంది ఉపాధ్యాయులు శిక్షణ పూర్తి చేస్తారన్నారు. బుధవారం గణితంలో 55 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారున్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రుద్రప్ప, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు,ఆర్పీలు మరియు సీఆర్పిలు పాల్గొన్నారు.

# సింగూరు నీటి కోసం అన్నదాతల ఎదురుచూపులు

- 15 రోజుల క్రితం నీటిని వదిలి.. రెండ్రోజుల్లోనే బంద్ చేసిన అధికారులు
- నీరు వదలడంతో దుక్కులు దున్ని.. అప్పులు తెచ్చి పెట్టుబడి సిద్ధం చేసిన రైతాంగం
- నాటి నుంచి నీరు లేకపోవడంతో ఆందోళన
- వెంటనే విడుదల చేయాలని వేడుకోలు



నవతెలంగాణ-పుల్కల్

సింగూరు ప్రాజెక్ట్ నీటి కోసం అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. 15 రోజుల క్రితం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆగమేఘాల మీద ఎత్తిపోతకల పథకం ద్వారా దిగువకు నీటిని వదిలారు. దీంతో కాలువ దిగువ భాగంలో ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సాగుకు సిద్ధమయ్యారు. దుక్కులు దున్నారు.. అప్పులు తెచ్చి పెట్టుబడి సిద్ధం చేసుకున్నారు. కానీ రెండ్రోజుల్లోనే నీటి విడుదలను నిలిపివేయడంతో అన్నదాతలపై పిడుగు పడినట్టు అయింది. నేటికీ 15 రోజులు కావస్తున్నా తిరిగి నీటిని వదలకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి సిద్ధం చేశామని ఆవేదన చెందుతున్నారు. నాటు వేసే సమయం కూడా మించిపోతున్నదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటిని వదిలి.. సాగుకు సహకరించాలని కోరుతున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్దదైన సింగూరు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.119 టీఎంసీలు. అయితే ఇటీవలే ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురియడంతో ప్రాజెక్ట్‌లోకి వరద నీటి ఉధృతి పెరిగింది. నీటిమట్టం కూడా క్రమేపి పెరగసాగింది. దీంతో 15 రోజుల క్రితం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.. ఎత్తిపోతల పథకం ద్వారా దిగువకు నీటిని వదిలారు. ఈ క్రమంలో దిగవనున్న రైతులు సాగుకు సిద్దమయ్యారు. వడ్డీ వ్యాపారస్తుల వద్ద రుణాలు తెచ్చుకుని పెట్టుబడి సిద్ధం చేసుకున్నారు. చాలా మంది రైతులు ట్రాక్టర్లతో పొలాలు కూడా దున్నించారు. కాగా అప్పుడే ఇక్కడ వర్షాలు అధికమయ్యాయి. ఎడతెరిపి లేకుండా రోజుల తరబడి కురుస్తుండడంతో.. కిందికి వదిలిన నీటిని రెండ్రోజుల్లోనే అధికారులు నిలిపి వేశారు. దీంతో కాలువ ద్వారా పంట సాగు చేసే అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కాలువ నీటిపైనే ఆధారపడి తాము పంటలు సాగు చేస్తామని.. ఇప్పటికే నాట్లు ఆలస్యం అయ్యాయని ఆవేదన చెందుతున్నారు.ఈ విషయాన్ని పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా.. అదిగో వస్తాయి, ఇదిగో వస్తాయి అంటున్నారే తప్పా నీటిని మాత్రం వదలడం లేదని ఆరోపిస్తున్నారు. జూలై నెలలో వేయాల్సిన నాట్లు ఆగస్టు వచ్చినా వేయలేకపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా సింగూరు ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

### కలెక్టర్ ఆదేశిస్తే వదులుతాం

ఎమ్మెల్యే చేతులమీదుగా15 రోజులు క్రితం నీటిని దిగువకు వదిలాం. కానీ ఒక్కసారిగా భారీ వర్షాలు కురవడంతో పై అధికారుల ఆదేశాలతో నీటిని నిలిపివేశాం. అయితే ఇప్పుడు వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తేనే నీటిని దిగువకు వదలడానికి అవకాశం ఉంది.

- మహిపాల్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ

### నీరు వదులు తామంటేనే సాగుకు అప్పు చేశాను



సింగూరు ఎడమ కాలువ ద్వారా వానాకాలం పంటకు నీరు వదులుతామన్నారు. దీంతో వడ్డీ వ్యాపారుల వద్ద రుణాలు తెచ్చుకుని ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నించాను. పెట్టుబడి కూడా సిద్ధం చేసుకున్నాను. కానీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో ఏమి చేయాలో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు స్పందించి కాలువ దిగువ భాగంలో ఉన్న రైతుల కు నీరు విడుదల చేసి ఆదుకోవాలి.

-మైసన్న గారి మానయ్య, రైతు పుల్కల్



## వికలాంగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-సదాశివపేట

వికలాంగుల సంక్షేమ పథకాల అమలు కోసం లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న వికలాం గుల సంక్షేమ శాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎన్పీఆర్డీ (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక) జిల్లా అధ్యక్షులు టి.గోపాల్ డిమాండ్ చేశారు. అవినీతి అధికారలను సస్పెండ్ చేయాలనే డిమాండ్‌తో ఈనెల 7న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నా మని.. వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల్లో పారదర్శకత పాటిస్తున్నామని ఒక వైపు ప్రభుత్వం చెబుతుంటే.. మరోవైపు సంగారెడ్డి జిల్లాలో పథకాల అమలు కోసం వికలాంగుల నుంచి డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బ్యాంకు రుణాలు, వివాహ ప్రోత్సాహకం, పరికరాలు కావాలని దరఖాస్తు చేసుకున్న వారు.. అధికారులకు డబ్బులు ఇస్తేనే వాటిని మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వలేని వికలాంగులు అర్హులైనప్పటికీ వారిని అనర్హులుగా ప్రకటిస్తున్నారన్నారు. కాటిట్టి సంబంధిత అధికారులపై 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా 7న జరిగే ధర్నాలో వికలాంగుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి. గోపాల్, అంజయ్య, మల్లేశం, గఫూర్, కిష్టయ్య పాల్గొన్నారు.

## మహిళా శాస్త్రవేత్తగా గీతం పరిశోధకురాలు ఎంపిక

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని పరిశోధకురాలు డాక్టర్ కళ్యాణి పైడికొండలను మహిళా శాస్త్రవేత్తగా భారతీయ శాస్త్ర, సాంకేతిక విభాగం (డీఎస్టి) ఎంపిక చేసింది. ఈ విషయాన్ని ఆమె పరిశోధనల మార్గదర్శి (రీసెర్చ్ గైడ్), రసాయన శాస్త్ర ఆచార్యుడు ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. క్యాన్సర్ వ్యాధుల చికిత్స కోసం శక్తివంతమైన నిరోధకాలను గుర్తించి, ఆ ప్రతిపాదనలను డీఎస్టికి ఆమె సమర్పించారన్నారు. పరిశోధనలో సమకూరిన విజయాలు, సామాజిక ప్రయోజనాల కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నందుకు గాను ఆమెను మహిళా శాస్త్రవేత్తగా డీఎస్టీటీ ఎంపిక చేసినట్టు తెలిపారు. డాక్టర్ కళ్యాణి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి రసాయన శాస్త్రంలో ఎమ్మెస్సీని, హైదరాబాద్ లోని జేఎన్టీయూ నుంచి పీహెచ్‌డీ పట్టాను పొందారని, ఇప్పటివరకు దాదాపు 40కి పైగా పరిశోధనా పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురితమై నట్టు రాంబాబు పేర్కొన్నారు. గతేడాది కర్ణాటకలోని బెల్గాంలో జరిగిన జాతీయ సదస్సులో డాక్టర్ కళ్యాణి సమర్పించిన పరిశోధనా పత్రం అత్యుత్తమైనదిగా ఎంపికైందన్నారు. క్యాన్సర్ చికిత్సలో రసాయనాల ప్రభావంపై డాక్టర్ కళ్యాణి ఐదు పుస్తకాలను ప్రచురించినట్టు తెలిపారు. రాబోయే తరాలను క్యాన్సర్ వ్యాధి బారి నుంచి రక్షించే ఔషధాల రూపకల్పనే ధ్యేయంగా ఆమె పరిశోధనలను కొనసాగిస్తున్నట్టు డాక్టర్ రాంబాబు వివరించారు. మహిళా శాస్త్రవేత్తగా ఎంపికైన డాక్టర్ కళ్యాణిని గీతం రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, మరో పరిశోధనా మార్గదర్శి ప్రొఫెసర్ కె.ఎం. ప్రకాష్ తదితరులు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

## జోగిపేట మున్సిపల్ అభివృద్ధికి చర్యలు

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- రూ.50 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట



ఆందోల్ జోగిపేట మున్సిపల్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. జోగిపేటలోని 16,10 వార్డులను కలుపుకొని రూ.50 లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో మున్సిపల్ కేంద్రంలో అభివృద్ధి పనులకు గాను సీఎం కేసీఆర్ రూ.25 కోట్లు మంజూరు చేశారని, వాటితో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాల్వల్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ప్రస్తుతం మరో రూ.25 కోట్లు మంజూరయ్యాయని, వాటితో వార్డుల్లో మిగిలిపోయిన పనులను చేపడుతున్నట్టు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, కమిషనర్ సి.హెచ్.తిరుపతి, వైస్ చైర్మెన్ ప్రవీణ్, వార్డు కౌన్సిలర్లు సుమిత్రా సత్యం, రేఖ, దుర్గేష్, చందర్, పట్టణ పార్టీ అధ్యక్షులు సార శ్రీధర్, నాయకులు చాపల వెంకటేశం, సునీల్ కుమార్, నవీన్, రవీంద్ర గౌడ్, గోపాల్, వెంకటేశం, మహేష్ యాదవ్, బీర్ల శంకర్, ఉస నాగరాజు, యస్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, పటాన్ చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాలరెడ్డిలు అన్నారు. ఎయాపూర్ నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు మెట్రో రైల్ విస్తరణతో పాటు, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతలు చెబుతూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచనలకు అనుగుణంగా బుధవారం ఇస్నాపూర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నా రన్నారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు విస్తరణ మూలంగా లక్షల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు పాండు, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అఫ్జల్, రాజేష్, మెరాజ్‌ఖాన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణకు ఎల్లవేళలా కృషి



నవతెలంగాణ-రామచంద్రాపురం

భేల్ పరిశ్రమ అభివృద్ధి మరియు కార్మికుల హక్కులను కాపాడేందుకు ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అధ్యక్షులు రెహ్మాన్, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి తెలిపారు. బుధవారం భేల్‌లోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 12న రామచంద్రాపురంలోని భేల్ పరిశ్రమలో కార్మిక సంఘం ఎన్నికలు జరగబోతున్నాయని.. అందులో మరోమారు ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం విజయ డంకా మోగిస్తుందన్నారు. భేల్ పరిశ్రమలో ఇప్పటివరకు జరిగిన 14 ఎన్నికల్లో 11సార్లు ఐఎన్టీయూసీ కార్మిక సంఘం విజయం సాధించిందన్నారు. ఒకసారి రియల్ వర్కర్స్ యూనియన్,ఒకసారి టిఎన్టియుసి, ఒకసారి కృష్ణంరాజు యూనియన్ అధికారంలోకి వచ్చాయన్నారు. భేల్ పరిశ్రమలో మొత్తం మీద ఐఎన్‌టియూసి ఎన్నోసార్లు గెలుపొంది భేల్ అభివృద్ధి, కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నదన్నారు. జాతీయ స్థాయిలో ఉన్న సంజీవరెడ్డి మరియు ఇక్కడ ఎల్లయ్య వంటి నాయకుల వల్ల పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఎన్నో రకాల సౌలభ్యాలు కల్పించామన్నారు. ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ ఇండ్లు సదుపా యాలు కల్పించి కార్మికులను ఇంటి యజమానులుగా తీర్చిదిద్దామన్నారు. కార్మికుల కోసం మెరుగైన వైద్య సేవలను అందించామని, కార్పొరేట్ స్థాయి వైద్యం నేడు కార్మికులకు అందుతున్నదంటే దానికి కారణం ఐఎన్టీయూసీ కార్మిక సంఘం అని అన్నారు. తాము మరల అధికారంలోకి రాగానే జీవీఎస్ఎస్ స్కీంను పున ప్రారంభిస్తామని, అవసరాలు బట్టి రిక్రూట్మెంట్ కూడా చేయిస్తామన్నారు. ఇన్సెంటివ్ స్కీం సైతం మరల ప్రారంభించి, టౌన్షిప్ మెయింటెనెన్స్‌ను పెంచే విధంగా చూస్తామన్నారు. కంపెనీ లోపల టౌన్షిప్‌లో ఆర్వో ప్లాంట్లను పెంచుదామన్నారు. కాబట్టి మరోమారు ఐఎన్టీయూసిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు శ్రీరాములు, కొండారెడ్డి, మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎస్సీ డిపార్ట్‌మెంట్ అటాచ్డ్ హాస్టల్‌కు తక్షణమే నూతన భవనం నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని బాబానగర్‌లో గల ఎస్సీ డిపార్ట్‌మెంట్ అటాచ్డ్ హాస్టల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. ఈ హాస్టల్‌లో భవనాలు శిథిలావస్థకు చేరడంతో.. వర్షాలకు ఉరుస్తున్నాయన్నారు. ఇక్కడ నూతన భవనం నిర్మిచాలని గతంలోనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ.. ఎందుకని పనులు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. వెంటనే నూతన భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఒక విద్యార్థికి రూ.50 అమలు చేస్తున్నారని.. కానీ రూ.60 మెనూ పెరిగిందన్నారు. అయినప్పటికీ పెరిగిన ధరలు అమలు కావడం లేదన్నారు. బకాయిలు డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా మెనూ పెంచాలన్నారు. హాస్టల్ పక్కన విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని అక్కడ నుండి మార్చాలని కోరారు. మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితులందరికీ 'దళితబంధు' ఇవ్వాలి




నవతెలంగాణ-సంగారెడ్డి

దళితులందరికీ దళితబంధు పథకాన్ని వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింలు ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి మండల కమిటీ ఆధ్వర్య ంలో కోత్లపూర్ గ్రామంలో బుధవారం సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంఒ నర్సింలు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని దళితు లందరికీ 'దళితబంధు' ద్వారా రూ.10 లక్షలు ఇచ్చి వారిని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నది తప్పా.. ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలా గానే ఇది కూడా మిగిలిపోతున్నదని ఆరోపిం చారు. అయితే మొదటి దఫాలో గ్రామాన్ని మొత్తంగా ఒక యూనిట్‌గా ఎంపిక చేసి ప్రతీ దళిత కుటుంబానికి ఇచ్చామని చెప్పారని.. అయితే కోత్లపూర్‌లో 171 కుటుంబాలకు ఉండగా.. కొందరికే ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కొంత మందికే ఎందుకు ఇచ్చా రని ప్రశ్నించారు. ఇది సరైన పద్ధతి కాద న్నారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ దళితబంధు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్, కరుణాకర్, తరుణ్, మహేందర్, దిలీప్ కుమార్, శ్రావణ్ కుమార్, జగదీశ్వర్, ఉదయ్, కుమార్, లక్ష్మణ్, మార్తమ్మ, పద్మమ్మ ప్రభాకర్‌పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ధ్యేయం

నవతెలంగాణ-పుల్కల్



గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని పుల్కల్ గ్రామ సర్పంచ్ డి.శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుల్కల్‌లో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరిగే విధంగా అభివృద్ధి పనులు చేస్తు న్నామన్నారు. అన్ని వార్డుల్లో మురికి కాలువలు, సీసీరోడ్లు, విద్యుత్, మంచి నీటి సౌకర్యం కల్పించామన్నారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని మురికి కాలువలను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయించడం తోపాటు.. నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు.


IN THE COURT OF THE HON'BLE
III Add. JUNIOR CIVIL JUDGE
AT:Sangareddy
O.S. No. 889 of 2021
Between;
Smt. L.Praveena ...Plaintiff
And
M/S Manjira Agricultural Farms & Others ... Defendants

**Notice**

To,
1. M/s.Manjira Agricultural Farms, Rep.by its Managing Partner, Sri.K.Sharath ,S/o.Nagabhushana Rao, R/o.H.No. E-11, IDA Patancheru, Sangareddy Dist. TS.
2. Industrial Employees Co-Operative House Building Society Ltd., Regd.No.T.G. 925, Bandalguda, Represented by it's President, Sri.V.Narayan Rao, S/o.Late Ramarao, R/o. Patancheru Village and Mandal, Sangareddy Dist.TS

Please take notice that the above case is posted for your Appearance on 01/09/2023 before the Hon'ble court at 10-30 AM. If you fail to Appear and defend the case, the case will be decided Exparte against you.

// by Order of the Court//
P.Jaipal Reddy
B.Com, LLM,
Advocate, Sangareddy

IN THE COURT OF THE HON'BLE
II ADDL DIST JUDGE,
AT: SANGAREDDY
E.P.No 241 of 2021
In
ARC.No. 249 of 2020
Between:
M/S.Shriram City Union Finance ltd,Sangareddy Branch, Rep.By its authorised signatory N.Srinivas, S/o Abhireddy, Age:43 Years, Occ: Recovery Divisional Manager ..........Decree-Holder
And
M.Papaiah & Another ......... Judgement-Debtors
J.Dr No 1&2,
1. M.Papaiah, S/o. Ramulu, Aged:41 Years,R/o H.No.2-82,Tadkal Village, Kandti Mandal, Sangareddy Dist. 9177882641.
2. M.Nirmala W/o M.Papaiah, Aged: 36 Years,R/o H.No.2-82,Tadkal Village, Kandti Mandal, Sangareddy Dist. 9177882641.
Sir,
Please take notice that the above Decree Holder finance company has filed a suit aganist you and Jdr 1&2 others, for recovery of many of Rs. 99,984/- with costs and interest before the Hon'ble II Addl Dist Judge, at: Sangareddy,the said matter posted for your appearance and counter if any, on 18-08-2023,at about 10-30 A.M.
Therefore you are hereby required to you attend before the Hon'ble II Addl Dist Judge, at;Sangareddy, Either personally or through your counsel on 18-08-2023 ,at about 10-30 A.M filling which matter will be decided in your absence. Hence this notice.
Place: Sangareddy
Date: 02-08-2023
CH.BHOOPATHI
Advocates,Sangareddy.

IN THE COURT OF THE HON'BLE
II ADDL DIST JUDGE,
AT: SANGAREDDY
E.P.No 69 of 2023
in
ARC.No. 15 of 2021
Between:
M/S.Shriram Finance ltd, Sangareddy Branch, Rep.By its authorised signatory N.Srinivas, S/o. Abhireddy, Age:43 Years, Occ: Recovery Divisional Manager ..........Decree-Holder
And
M.Maladri & Others ......... Judgement-Debtors
J.Dr No.3&4,
1.K.Thimothy, S/o.Devanandam, Aged :55 Years, Occ; Linemen, O/o.TSCPDCL Kondapur Village & Mdl, Sangareddy dist. 9912746198
2.M.Srinivas,S/o.Seetharamaih, Aged :58 Years,Occ: CM Tech, ODF Factory ltd,Yeddumailaram,Kandi mdl, Sangareddy dist. 8897853707.
Sir,
Please take notice that the above Decree Holder finance company has filed a suit aganist you and jd no 3&4 others, for recovery of many of Rs.5,80,912/- with costs and interest before the Hon'ble II Addl Dist Judge, at: Sangareddy,the said matter posted for your appearance and counter if any, on 29-08-2023,at about 10-30 A.M.
Therefore you are hereby required to you attend before the Hon'ble II Addl Dist Judge, Medak dist, at;Sangareddy, either personally or through your counsel on 29-08.2023,at about 10-30 A.M filling which matter will be decided in your absence. Hence this notice.
Place: Sangareddy
Date:02-08-2023
CH.BHOOPATHI
Advocates,Sangareddy.

మెదక్ 3
నవతెలంగాణ
గురువారం 03 ఆగస్టు 2023

## టీచర్ నిద్రపోతోంది...కలెక్టరేట్లో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు



**నవతెలంగాణ-మెదక్**

బడిలో పాఠాలు బోధించాల్సిన టీచర్ తరగతి గదిలోనే నిద్రపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కలెక్టరేట్‌లో నిరసన వ్యక్తం చేసిన సంఘటన మెదక్ లో బుధవారం చోటు చేసుకుంది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం అచ్చంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 30 మంది విద్యార్థులు ఉండగా, ఏకోపాధ్యాయురాలు పని చేస్తున్నారు. అయితే ఉన్న ఒక్క ఉపాధ్యాయురాలు బడిలో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా గదిలో నిద్రపోతున్నట్లు ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఐదో తరగతిలోపు విద్యార్థులు డిమాండ్ చేశారు.

## కుల సంఘాలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం



**నవతెలంగాణ-నర్సాపూర్:** కుల సంఘాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని 731 సర్వే నంబర్‌లో గల భూమిలో .నర్సాపూర్ నియోజకవర్గస్థాయి కుల సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని కుల సంఘాలకు నర్సాపూర్‌లో స్థలం ఇచ్చి, కమ్యూనిటీ హాల్‌లు నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇండోర్ స్టేడియంతో పాటు ప్రెస్ క్లబ్ భవనం నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆర్డీవో శ్రీనివాసులు ,తహసీల్దార్ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, శ్రీధర్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, సర్పంచులు జితేందర్ రెడ్డి ,సేనాధిపతి, సురేష్ గౌడ్ ,నాయకులు కుమ్మరి నాగేష్,, సాగర్ ,రాకేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే "మీకోసం"..

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**



**నవతెలంగాణ-మెదక్**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రజలు తరలివచ్చారు. పింఛన్లు, ఇండ్లు, మంజూరు, రెవెన్యూ తదితర సమస్యల గూర్చి విన్నవించారు. స్పందించిన ఎమెల్యే ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిస్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రామంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ అశోక్ కౌన్సిలర్ సమియొద్దీన్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, మండల, పట్టణ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిపల్లిలో పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**నవతెలంగాణ-నార్సింగి**

నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలోని పంట పొలాలను నార్సింగి మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వరి పంటలపై కొన్ని చోట్ల మొగి పురుగు ఆశించడం కనిపించిందని, వరి నారు పొలంలో నాటు వేసి నెల రోజుల సమయం దాట నందున, దాని నివారణ కొరకు పిచికారి కంటే గులికలు రూపంలోనే ఈ పురుగును నివారించవచ్చని రైతులకు తెలిపారు. శేరిపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, రైతులు గజవాడ నాగరాజు, ఇండ్ల యాదగిరి, శ్రీరామ్ రాములు, జంగర్ల కిష్టయ్య తదితరులు వున్నారు.

## నోటీసులకు భయపడేది లేదు

- గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్

**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అప్పటి వరకు సమ్మెను కొనసాగిస్తామని ఎవరు భయభ్రాంతులకు గురిచేసినా భయపడేది లేదని గ్రామపంచాయతీ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల సాధన కోసం చేపట్టిన సమ్మె 28వ రోజులకు చేరుకుంది. కాగా తూప్రాన్ మండలంలో కార్మికులు చేపడుతున్న కార్మికుల సమ్మెను భయభ్రాంతులకు గురిచేసి వారిని పనుల్లోకి రావాంటూ వత్తిడి తీసుకువస్తున్నట్టు తెలిపారు. గ్రామ కార్యదర్శులు సమ్మెలో ఉన్న కార్మికులను పనిలోకి రావాలంటూ నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. పనిలోకి వస్తారా లేదా వేరేవారిని పనిలో పెట్టుకోమంటా అంటూ కార్యదర్శులు కార్మికులపై వత్తిడి తీసుకువస్తున్నట్టు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్మికులు మహేష్, నర్సింగరావ్, స్వామి, నాగరాజు, బాలయ్య, సరిత, నర్సమ్మ పాల్గొన్నారు

**మనోహరాబాద్‌లో..**



సమస్యల పరిష్కరం కోసం పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా మనోహరాబాద్ లో ఏర్పాటు చేసిన శిబిరంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఆసిఫ్ కార్మికులతో కలిసి చీపురు కట్టలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 రోజులుగా కార్మికుల సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం పట్టించోకపోవడం సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల అధ్యక్షులు వీరేస్, స్వామి, అంజనేయులు, శ్రీకాంత్, శంకరయ్య, రమేష్, రాములు, అంజయ్య, రాజు, దేవమ్మ, శోభ, సుశీల, లక్ష్మి, నర్సమ్మ యాదమ్మ, శాంతమ్మ, శ్యామల, కవిత, చిలకమ్మ, పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీతో గొల్ల కురుమల్లో ఆర్థిక స్వావలంబన

- మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**నవతెలంగాణ-హవేలి ఘనాపూర్**



గొల్ల కురుమలకు స్వావలంబన కల్పించాలనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకం ప్రవేశపెట్టారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హవేళి ఘనపూర్ మండలం వాడి గ్రామంలో 64 యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న రంగాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గోర్రెల పంపిణీ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. గొల్ల, కురుమ వాళ్ళ కులవృత్తిని కాపాడాలని ఆర్థిక స్వావలంబన కల్పించాలని ఉద్దేశం గొర్రెల పంపిణీ పథకాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా వాడి గ్రామంలో 64 యూనిట్లను పంపిణీ చేశారన్నారు. కొత్తగా పంపిణీ చేసిన గొర్రెలను కాపాడడం కోసం నట్టల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా పశువైద్యాధికారితో మాట్లాడి క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ధూప్ సింగ్ తండా వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు, పంచాయతీరాజ్ డిఈ పాండురంగారెడ్డితో ఫోన్లో మాట్లాడి నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి విజయ శేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు యామి రెడ్డి, బూరుగుపల్లి ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్,బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు మేకల సాయిలు, బిక్షపతి రెడ్డి, సాయిలు, సాయ గౌడ్, నార్ల సాయిలు, సాప శ్రీనివాస్, రమేష్, బాలాజ్, , రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా

- ఉచిత విద్య, వైద్యం అందించాలి
- శాస్త్రీయమైన విద్యా విధానం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం
- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి







**నవతెలంగాణ-మెదక్**

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులకు పాల్పడడం హేయమైన చర్య అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని బాలుర కళాశాల వద్ద ప్రభుత్వాల వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ఎన్ఈపి-2020 రద్దు చేయాలని చేపట్టిన ఛలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడం ఏ రకంగా సబ్క సాత్ సబ్కా వికాస్ అవుతుందో కేంద్ర ప్రభుత్వమే స్పష్టం చేయాలన్నారు. అదేవిధంగా ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేసి గవర్నర్లతో రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనాన్ని చలయించటం ఎంత వరకు సమంజసమో తెలియజేయాలన్నారు. ఈ ఎన్ఈపి -2020లో 4 సంత్సరాల డిగ్రీ విద్య వలన డ్రాప్ ఔట్స్ పెరిగే అవకాశం ఉందని, అలాగే పిహెచ్డి స్కాలర్స్ ఇచ్చే ఫెలోషిప్ గురించి కానీ, రిజ్వేషన్లపై కానీ ఎన్ఈపి స్పష్టత లేకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే నూతన విద్యావిధానాన్ని రద్దు చేసే వరకు ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. భవిష్యత్తులో పార్లమెంట్ భవనాన్ని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కారించడంలో పూర్తిగా విఫలమైందని, విద్యారంగంలో ఉన్న డొల్లతనం బయటపడుతుందనే భయంతో విద్యార్థి, మీడియా, రాజకీయ నాయకులను విద్యాసంస్థల్లో రానివ్వకూడదని ఆదేశాలు ఇవ్వడం అప్రజాస్వామికమైన చర్య అని తెలిపారు. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆదేశాలు ఇవ్వడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కార దిశగా వెళ్లాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల నాయకులు వేణు, మధు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-ములుగు**

ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ములుగు మండల కేంద్రంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. పేద మద్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలో భాగంగా తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అరెస్టు చేసిన నాయకులని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి, కార్తిక్, చింటు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-గజ్వేల్**

ఎన్ఈపీని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో శాంతియుతంగా చేపట్టిన ధర్నాను పోలీసులు అడ్డగించి వారిని అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ అంబేడ్కర్ చౌరస్త వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు వేముల ప్రవీణ్ మాట్లాడుతూ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. పేద మద్యతరగతి విద్యార్థుల ను చదువుకు దూరం చేసే కుట్రలో భాగంగా తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి, అరెస్టు చేసిన నాయకులని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి











**కలెక్టర్ రాజర్షి షా**

**నవతెలంగాణ-మెదక్**

ప్రతి ఇంట్లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. శిశువు పుట్టిన ఒక గంటలోపు తల్లులు ముర్రుపాలు తాగించాలని తెలిపారు. ముర్రుపాలు తాగించడం వలన చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఆగస్టు 1వ నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెప్మా మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా శిశు సంక్షేమ అధికారి బ్రహ్మజీ, ఏవో నవీన్, డా. రాంమోహన్, శ్రీనివాస్, పోషన్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నిజాంపేట**

నిజాంపేట మండలపరిధిలోని చల్మెడ గ్రామంలో బుధవారం మండల ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలు, గర్భవతులకు తల్లిపాలపైన అవగాహన కల్పించారు. తల్లిపాలు అమృతమని అప్పుడే పుట్టిన బిడ్డకు పుట్టిన గంటలోపు ముర్రు పాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ రెడ్డి, ఎంపీటీసీ బాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట నరసింహ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు భార్గవి, పద్మ లక్ష్మీ నర్సమ్మ, సునీత, ఏఎన్ఎమ్‌లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-వెల్దుర్తి**

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సెరిలా అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ దేవలత ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి గర్భిణీ బాలింతల ఉద్దేశించి మాట్లాడారు బిడ్డ పుట్టిన వెంటనే మొదట తల్లిపాలు త్రాగించాలని తల్లిపాలలో అన్ని రకాల పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవలత లక్ష్మి సావిత్రి మంగేశ్వరి గౌసియా దుర్గ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం ఏఎన్ఎం స్రవంతి ఆశ వర్కర్లు మంజుల గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.



**నవతెలంగాణ-నర్సాపూర్**

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టాలని సూచించారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలన్నారు,

**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్**

పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఆరోగ్యకరమని అంగన్వాడి టీచర్ ఇందిరా సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తూప్రాన్‌లోని ఏడవ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఇందిర మాట్లాడుతూ బిడ్డకు డబ్బా పాలు పట్టడం మంచిది కాదని సూచించారు. బిడ్డ పుట్టగానే మురుపాలను పట్టడం ఎంతో ఆరోగ్యకరమన్నారు. బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని సూచించారు

**నవతెలంగాణ - నార్సింగి**

ముర్రు పాలు పట్టడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఎంపిపి చిందం సబిత రవీందర్ తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి గంట లోపే తల్లి పాలను తాగించాలన్నారు. తల్లి పాలను వీలైనంత ఎక్కువ కాలం త్రాగించాలన్నారు. గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే మంచి పోషక ఆహారంతో పాటు తగు వ్యాయామాలు చేయాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలన్నారు.

# ఆడపిల్ల అంటేే ఇంటికి మహాలక్ష్మి

- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్
- కాంగ్రెస్ అధికార ప్రతినిధి,
- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు





**నవతెలంగాణ-చేగుంట**

ఆడపిల్లంటే ఇంటికి బరువు కాదని, ఆ ఇంటికి మహాలక్ష్మితో సమానమని, అలాగే బహుమానమని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అన్నారు. చేగుంట మండలంలో ఇంద్రమ్మ తోపుట్టు కార్యక్రమంలో భాగంగా కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు గ్రామాలు పర్యటించారు. చేగుంట పట్టణంతో పాటు వడియారం, పోతనపల్లి గ్రామాలలో పర్యటించిమ ఆడబిడ్డలకు కత్తి కార్తీక గౌడు రూ. 5000, చొప్పున ముగ్గురు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కత్తి కార్తిక గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆడపిల్లను బరువు కాదు బహుమానమని అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశ బోయిన శ్రీనివాస్, నాగరాజు, రాములు, రవీందర్, ఎండి ఖాన్, కిషన్ , ఎండి అస్గర్, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాసరావు, అశోక్ రెడ్డి, స్వామి, సాయి తేజ గౌడ్, ఎల్లం, ఎండి అప్సర, ఎండి బర్కత్, ఫారుక్, షారుక్, అదిల్, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ - నార్సింగి**

దుబ్బాక నియోజకవర్గంలో జన్మిస్తున్న ఆడ శిశువులకు ఇందిరమ్మ తోబుట్టువు కార్యక్రమంలో భాగంగా "ఆడ పిల్ల బరువు కాదు...ఆడ పిల్ల బహుమానం" అనే నినాదంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలు, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ రూ. 5 వేలు ఫిక్స్ డిపాజిట్ చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన ఆముద ప్రవీణ బాలరాజుల దంపతులకు ఇటీవల ఆడ శిశువు జన్మించింది. ఈ విషయం తెలుసుకున్న కార్తీక గౌడ్ దంపతులకు బేబీ కిట్, బేబీ డ్రెస్, రూ. 5 వేల విలువ చేసే పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక మాట్లాడుతూ ఆడ బిడ్డ భారం కాదని ఒక వరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుమ్మరి రవీందర్, సిద్దిపేట జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి ఎండీ అస్గర్, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాస్ రావు, ఇమ్మడి స్వామి, ఎండీ ఖుర్షీద్ ఖాన్, భీమగారి కిషన్, కాషబోయిన శ్రీనివాస్, చాకలి నాగరాజు, రాములు, సత్తు అశోక్ రెడ్డి, స్వామి, ఐరెని సాయితేజ గౌడ్, ఎండీ అఫ్సర్, బర్కత్ ఖాన్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT NARSAPUR**
**O.S. No. 45 of 2023**

**BETWEEN:**
Manikyareddy Gari Narayana Reddy .....Plaintiff
AND
The District Collector and others ....Defendant

To
All concerned,
Whomsoever.

The above-named plaintiff instituted a suit on the file of the Hon'ble Junior Civil Judge at Narsapur vide OS/45/2023, concerning the land shown, i.e., all that of land admeasuring Ac 1-25 Gts in Sy. No. 799, all situated at Chandur Village of Chilipched Mandal, Medak District, which is also identified as Beerappa land.
The Hon'ble Court has permitted to issue a notice to all concerned, whomsoever, for information purposes.
Take notice that the above-said case was posted on **04-09-2023** at 10:30 AM for the appearance of all concerns before the said court. All concerned, whomsoever shall appear on the above-said date in-person or through an advocate. Otherwise, the case will be heard and decided Ex-Parte.

**(BY ORDER OF THE COURT)**
Sd/-
**M/S Advocate Hut**
(Advocates & Associates, represented by Advocate Sai Kiran Patil, o/o H. No. 12-5-12/4/202, Vijayapuri Colony, Tarnaka, Secunderabad, Ph: 7680003456, email: adv.skp3717@gmail.com)

# తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి ఉద్యోగుల పాత్ర కీలకం

- సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారు
- ఉద్యమ స్ఫూర్తితో ఒకే కుటుంబంగా ఉండాలి
- ఆర్టీసి ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





**నవతెలంగాణ-మెదక్**

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పాత్ర కీలకమని, జీవితాలు, జీతాలను పణంగా పెట్టి సకలజనుల సమ్మెలో మందు వరుసలో నిలిచారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మెదక్ ఆర్టీసి డిపో వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతం ఏర్పాటు చేసిన ఆర్టీసి కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి సకల జనుల సమ్మెలో పాల్గొని బంద్ పెట్టడం వలన రవాణ వ్యవస్థ నిలిచిపోయి జనజీవనం స్తంభించినట్లు గుర్తుచేశారు. ఆర్టీసి ఉద్యోగులు తమ జీవితాలను, జీతాలను పణంగా పెట్టి బంద్‌కు పిలుపునివ్వడంతో అప్పటి ప్రభుత్వాల్లో స్పందన వచ్చినట్లు తెలియజేశారు. సీఎం మంచి చేస్తుంటే వెన్నులో వణుకుపుడుతున్న ప్రతిపక్షాలు లేని పోని విమర్శలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసి ఉద్యోగులు కోరుకున్నదే రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చినట్లు తెలిపారు. కేసీఆర్ ఉన్నంత వరకు ఎవరికి అన్యాయం జరుగదని, ఆర్టీసి ఉద్యోగులు అన్ని హక్కులు, బెన్ఫిట్స్ పొందుతారన్నారు. అదే ఉద్యమ స్ఫూర్తితో ఆర్టీసి ఉద్యోగులు ఒక కుటుంబంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ అశోక్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

**నవతెలంగాణ నర్సాపూర్**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో .ఎమ్మెల్యే మదన్ రెడ్డి , ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి నూతనంగా వచ్చిన 102 వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చంద్ర గౌడ్ ,జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్, నహీముద్దీన్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయనిర్మల, బీఆర్ఎస్ నాయకులు అశోక్ గౌడ్, హబీబ్ ఖాన్, నాగేష్, నాగరాజ్ గౌడ్, ఇబ్రహీం, ఆర్టీసీ సిబ్బంది లక్ష్మణ్, శ్యాంసుందర్ గౌడ్, శాఖయ్య, వెంకట గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-రేగోడు**

ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రేగోడు మండల ఆర్టీసీ కండక్టర్‌లు కృతజ్ఞతలు తెలిపారు. సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో మండల కండక్టర్లు బిజిలిపురం శేఖర్ , శంకర్, ప్రవీణ్, మాణిక్యం, నాగయ్య, డ్రైవరు లు శంకర్, మల్కయ్య, నరసింహులు, రాములు, అశోక్ రెడ్డి, రామకృష్ణయ్య తదితరులు ఉన్నారు ..

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం




**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

ఆర్టీసీ సంస్థ ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రకటనతో ఆర్టీసీ కార్మికులు సంబరాలు చేసుకుంటున్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో కార్మికులు మాట్లాడుతూ క్యాబినెట్ మంత్రులకు ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్, ఆర్టీసీ సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ డిపో ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ పి వెంకటయ్య, మంజుల రాణి, గౌరవ డిపో మేనేజర్ సురేఖ , ఎస్ టి ఐ కనక లక్ష్మీ ,డిపో ఏటీసీలు సెక్యూరిటీ విజిలెన్స్ గ్యారేజ్ సిబ్బంది, డిపో డ్రైవర్లు, హైర్ బస్సు డ్రైవర్లు, కండక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్సులు అందిస్తాం

- ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ నియోజకవర్గంలోని 18 నుంచి 35సంవత్సరాలు నిండిన వారందరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందజేసినట్లు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం గజ్వేల్ ని క్యాంపు కార్యాలయంలో బుధవారం 250 మందికి డ్రైవింగ్ లైసెన్స్ కోసం స్లాట్ బుక్ చేసిన పత్రాలను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుంచి 12 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు, దాదాపు 3 వేల పైచిలుకు మందికి స్లాట్ బుక్ చేయడం జరిగిందన్నారు. 2000 మందికి లర్నింగ్ లైసెన్స్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పండు గౌడ్ జెడ్పిటిసి ఎంబరి మంగమ్మ రామచంద్రం. బీఆర్ఎస్ నాయకులు గుంటకు రాజు, సందీప్ రెడ్డి, అహ్మద్, జంగం సుధాకర్ తదితరులు ఉన్నారు

### హాఫ్ మారతాన్ రన్‌కు మద్దతుగా 100 కె రన్..

**నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ .**

సిద్దిపేటలో ఆగస్టు 6న నిర్వహించే హాఫ్ మారతాన్ రన్‌కు మద్దతుగా సికింద్రాబాద్ నుంచి రంగనాయక సాగర్ వరకు 100 కె రన్‌ను కోమరవెల్లి మండలం నాగపురి గ్రామానికి చెందిన తాడూరి శ్రీకాంత్ నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వృత్తిరీత్యా హైదరాబాదులో స్థిరపడ్డ ఆయన తన లైఫ్ స్టైల్ లో భాగంగా మారథాన్, హాఫ్ మారథాన్ రన్ లను గత కొన్ని సంవత్సరాల నుంచి చేయడం జరుగుతుందన్నారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్‌లో పాల్గొనడానికి ఆయన సికింద్రాబాద్ నుంచి 100 కె రన్ చేసుకుంటూ 6వ తేదీన రంగనాయక సాగర్ ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారని, రాజీవ్ రహదారి వచ్చే దారులలో శ్రీకాంత్ కు, అతని మిత్ర బృందానికి ప్రజలు ప్రజాప్రతినిధులు మద్దతు పలకాలని కోరారు.

### మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి



**నవతెలంగాణ-దుబ్బాక**

మహిళలు తమ కాళ్లపై నిలబడి ఆర్థిక పురోగతిని సాధించాలని ఆ దిశగా తీర్చిదిద్దేందుకే 'ఉచిత కుట్టు మిషన్ శిక్షణ' ఇవ్వడం జరుగతుందని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. 15 ఏళ్లుగా దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా సేవచేస్తున్నానని, ప్రజాసేవయే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 13 వ వార్డులో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని వార్డు కౌన్సిలర్ ఆస సులోచన స్వామితో కలిసి ప్రారంభించారు. కుట్టు మిషన్‌తో పాటు మగ్గం వర్క్ శిక్షణ ఇవ్వడం జరుగతుందన్నారు.

**మంత్రి, ఎంపీలకు కృతజ్ఞతలు...**

దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి 71 పోస్టులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి తనీరు హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి దుబ్బాకలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మహిళా నాయకురాలు లత, ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, లచ్చన్న, స్వామి పలువురు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలలో కండ్లకలక కలకలం



**నవతెలంగాణ-చేర్యాల**

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కండ్ల కలక విజృంభిస్తున్న నేపథ్యంలో చేర్యాల పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం సుమారు 70 మంది విద్యార్థులకు పైగా కండ్ల కలక సోకింది. హాస్టల్‌లోని విద్యార్థులకు కలక సోకడంతో అప్రమత్తమైన హాస్టల్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు సమాచారం అందించడంతో వైద్యులు అక్కడికి చేరుకొని చికిత్స ప్రారంభించారు. పాఠశాలలోని మిగిలిన విద్యార్థులకు, అధ్యాపకులకు కండ్ల కలక సోకకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు.

### పాలమాకుల హైస్కూల్లో తెలుగు శిక్షణ సమావేశం



**నవతెలంగాణ-నంగునూరు**

మండలంలోని పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎఎల్ఎన్ తెలుగు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి పి.ప్రభాకర్ రావు అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థుల బోధనలో ఉపయోగించి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. తెలుగు నేర్చుకోవడం వల్ల మిగతా భాషల మీద పట్టు వచ్చిందన్నారు.. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, ఆర్పీలు నాగయ్య, లక్ష్మీ నరసయ్య, సిఆర్పీ అశోక్ పాల్గొన్నారు.

### ఎన్నికల స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన అదనపు కలెక్టర్




**నవతెలంగాణ-దుబ్బాక**

రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో ఈవీఎం మిషన్లు, వీవి ప్యాట్లు,ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచేందుకు అనువైన స్ట్రాంగ్ రూములను సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ బుధవారం పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ,కార్యచరణ, అందుకు సంబంధించిన ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులతో చర్చించారు. పురపాలిక కేంద్రంలోని కెసిఆర్ (గవర్నమెంట్) హై స్కూల్,వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్, పురపాలిక పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ ,నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్‌లను పరిశీలించారు. ఏఈఆర్ ఓ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఏఈఆర్ఓ తహసిల్దార్ సలీం మియా, నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్‌లు,ఎంపీడీవో వి.భాస్కర శర్మ,సిఐ మున్నూరు కృష్ణ,ఎస్ఐ గంగరాజు, పంచాయతీరాజ్ ఏఈ రిజ్వాన్, పలువురు ఉన్నారు.

### బాధ్యతలు స్వీకరించిన నూతన అడిషనల్ డీసీపీలు

**నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా నూతన అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా అందె శ్రీనివాస్ రావు, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీగా యస్. మల్లారెడ్డిలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ. ఎస్.శ్వేతను కలసి ఆమెకు మొక్కను అందజేశారు. కాగా వారిలో అందె శ్రీనివాస రావు 1991 బ్యాచ్ ఎస్ఐగా పోలీస్ డిపార్ట్మెంట్లో అరంగేట్రం చేసి, 2023 జూన్‌లో అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొంది, సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా రాగా, యస్. మల్లారెడ్డి 2012 గ్రూప్ వన్ ఆఫీసర్ డిఎస్పీగా పోలీస్ డిపార్ట్మెంట్లో అరంగేట్రం చేసి, 2023 జూన్‌లో అడిషనల్ ఎస్పీగా పదవోన్నతి పొంది, సిద్దిపేట లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

### ఇండ్లు కూలిన కుటుంబాలకు నష్టపరిహారం అందించాలి



**నవతెలంగాణ-గజ్వేల్**

గత వారం రోజుల క్రితం కురిసిన వర్షం వలన కూలిన ఇళ్ళ కుటుంబాలను అదుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఈ మేరకు బుధవారం సిద్దిపేట్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి యస్.కె రహమన్‌కు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎగొండ స్వామి మాట్లాడుతూ గత 10 రొజులుగా కురిసిన వర్షం వలన గజ్వేల్ నియోజకవర్గ పరిధిలొని కొండొపాక, కుకునూర్ పల్లి, జగదేవ్ పూర్, ములుగు, మర్కుక్, తూప్రాన్ మండలాలలో అధికార యాత్రంగం సర్వేచేసి కూలిన ఇళ్ళ కుటుంబాలను అదుకొవాలని కోరారు. పూర్తి గా ఇళ్ళు కూలిన వారిని గృహ లక్ష్మీ కింద కొత్త ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేయాలన్నారు. డీబీఎఫ్ జిల్లా నాయకులు శ్రీనువాస్ పాల్గొన్నారు.

### తహశీల్దారుగా చంద్రశేఖర్ రావు



**నవతెలంగాణ-మర్కుక్:** మర్కుక్ తహశీల్దారుగా పి.చంద్రశేఖర్ రావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మెదక్ జిల్లా కొల్చరం మండల తహశీల్దారుగా విధులు నిర్వర్తించిన ఆయన బదిలీపై వచ్చారు. మర్కుక్ ఇంచార్జి తహశీల్దారు బాగ్యరేఖ డీటిగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మర్కుక్ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తానన్నారు. తహశీల్దారు విధులు నిర్వహించిన బాగ్యరేఖ నూతన తహశీల్దారుకు పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఆర్ఐ నర్సింలు, తదితరులున్నారు.

# బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం











**నవతెలంగాణ-సిద్దిపేట:** పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని, ముర్రిపాలు పుట్టిన వెంటనే బిడ్డకు తాగించాలని 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, 18 వ వార్డు కౌన్సిలర్ అడ్డగట్ల కావేరి అంజి, 17 వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి రాధా వేణుగోపాలు అన్నారు. బుధవారం ఆయా వార్డుల్లో అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలే ఉత్తమ ఆహారమని, తల్లిపాలకు మించిన ఔషధం లేదన్నారు. ఐసిడి ఎస్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికరమైన ఆహారాన్ని బాలింతలు, తల్లులు తీసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్ వనిత, పుష్పలత, పద్మ, శృతి, రమ, భవాని, శైలజ, వెంకటమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి, పాల్గొన్నారు

**నవతెలంగాణ-కొండపాక:** బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని అప్పుడే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని కొండపాక ఎంపీపీ రాగల్ల సుగుణ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని బందారం మూడవ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా పాల్గొని మాట్లాడారు బిడ్డ పుట్టగానే ముర్రు పాలు పట్టాలని అప్పుడే ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. చిన్నపిల్లలకు ఆరు నెలలకు తల్లిపాలు ఇవ్వాలని తర్వాత పాలతో పాటు అనుబంధ పోషక ఆహారాలు అందివాలని తెలిపారు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కూడా సాగించాలన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గజ్వేల్ రజిత గర్భిణీలు బాలింతలు ఏఎన్ఎం యాదమ్మ అంగన్వాడి టీచర్ రజిత వివో లీడర్స్ ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు

**నవతెలంగాణ -సిద్దిపేటరూరల్:** తల్లిపాలు ముద్దు డబ్బు పాలు వద్దు అని సర్పంచ్ కవిత రవీందర్ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం రావురుకుల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని మొదటగా వచ్చే పాలు పసుపు వర్ణంలో ఉంటాయి వాటిని ముర్రుపాలు అంటారు. ముర్రుపాలు ఇవ్వడం వల్ల శిశువు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఎలాంటి వ్యాధి బారిన పడకుండా ఉంటారని అన్నారు. తల్లిపాలు చాలా శ్రేష్టమైనవి శిశువుకు ఆరు నెలలు వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిల్ప, ఏఎన్ఎం కరుణావతి, జ్యోతి, అంగన్వాడి టీచర్ రాజశ్రీ, ఆశా వర్కర్ పద్మ శోభ, గర్భవతులు, బాలింతలు, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-అక్కన్నపేట:** అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 2లో తల్లిపాలు, పసిపిల్లల పోషణపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రాజేశ్వరి మాట్లాడుతూ ప్రతి బిడ్డకు తల్లి పాలే ఆధారమని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని అన్నారు. ఈ పాలు తాగడం వల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం ఏఎన్ఎం సారమ్మ మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే మాకు తెలపాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు చేయించుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశాలు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-బెజ్జంకి :** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని గూడెం, తోటపల్లి గ్రామాల సర్పంచులు దేవా రాజశ్రీ,బోయినిపల్లి నర్సింగరావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని గూడెం, తోటపల్లి గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారంపై అంగన్వాడీ ఉపాధ్యాయులు గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు సరోజన, సుగుణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి, ఎంపీ చొరవతోనే 71 పోస్టులు మంజూరు



**నవతెలంగాణ-దుబ్బాక:** దుబ్బాక పట్టణంలో అధునాతన సౌకర్యాలతో విశాలమైన ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిని మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల ప్రత్యేక సహకారంతోనే నిర్మించడం జరిగిందని దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ అన్నారు. బుధవారం దుబ్బాకలో వారు మాట్లాడారు.ఇక్కడి ఎమ్మెల్యే తన వల్లే ఈ ఆసుపత్రి నిర్మాణమైనదని, రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 71 పోస్టులు కూడా తన క్రెడిట్ అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల ప్రత్యేక చొరవతోనే 71 పోస్టులు మంజూరయ్యాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట బంది వీ.ఆర్.ఏలను పాత పద్ధతిలోనే కొనసాగించాలి

- సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా రాజు



**నవతెలంగాణ-దౌల్తాబాద్**

ఓట బంది వీ.ఆర్.ఏలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా రాజు డిమాండ్ చేశారు. తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం చందా రాజు మాట్లాడుతూ ఓట బంది పద్ధతిలో గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్న వారిని (వి.అర్.ఎ)లను క్రమబద్ధికరిస్తే వేల కుటుంబాల జీవితాలు ఆగమయ్యే పరిస్థితిలో నెలకొన్నాయన్నారు. ఓటబంది వీఆర్ఏలను మాత్రం పాత పద్ధతిలోనే కొనసాగించాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. తాతల కాలం నుంచి వెట్టి చాకిరి చేసి 0.50 పైసలకు పని చేశామని, ఇప్పుడు ఒకే వ్యక్తికి ఉద్యోగం కట్టబెట్టడం వల్ల ఓట బంది ద్వారా విధులు నిర్వహించే వేల కుటుంబాలకు ఆర్థిక నష్టం జరగడమే కాకుండా ఉపాధి కోల్పోయి అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సత్తయ్య. ఉపాధ్యక్షులు. బహును. స్వామి. యాదగిరి. ఎల్లం.వెంకటేశం. బాలమణి పాల్గొన్నారు.

## మహిళలకు అండగా ప్రవీణన్న ఉండగా..!



**నవతెలంగాణ-అక్కన్నపేట**

పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న గడపగడప కాంగ్రెస్ జెండా కార్యాక్రమంలో భాగంగా బుధవారం మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి నందారం, కపూర్ నాయక్ తండా, బాల్ నాయక్ తాండ, పూసల తండా, తుక్కి తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని అన్నారు. మహిళా సంఘ రుణాలు మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. అనంతరం గ్రామంలో 15 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల్ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, డైరెక్టర్ బండి కుమార్, అక్కన్నపేట సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, విద్యాసాగర్, పొట్లపల్లి వెంకటస్వామి, అక్కన్నపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలరాజు, కరెంటోతూ రవి, యువకులు, మహిళలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## కండ్ల కలక పై జాగ్రత్తలు పాటించాలి

- కంటి వెలుగు టీం అధికారి శ్రీనాథ్



**నవతెలంగాణ-కోహెడ**

కండ్ల కలక పై ఆందోళన చెందవద్దని, అవగాహనతోనే వ్యాధిని దూరం చేయొచ్చని కంటి వెలుగు జిల్లా టీం అధికారి శ్రీనాథ్ తెలిపారు. బుధవారం సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ ఆదేశాల మేరకు కోహెడ మండలం శనిగరం హాస్టళ్ళు, పాఠశాలలను కంటి వెలుగు టీం సందర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కండ్ల కలక వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని దృష్టిలో పెటుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధి సోకినవారు ఐసోలేషన్ లో ఉంటూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు టీం అధికారులు శ్రీనివాస్, భద్రయ్య, మహేందర్, డాక్టర్ రిమిషా పర్వీన్, స్థానికఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి



**నవతెలంగాణ-కొండపాక**

ప్రజల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీసీసీ అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటనర్సారెడ్డి అన్నారు. కుకునూరు పల్లిలో బుధవారం ఆత్మగౌరవ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. పేద , మధ్య తరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో చేసిన పథకాలే ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వంలో వారిని పూర్తిగా మరిచిందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కావాల్సింది కనీస వసతులన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. కొంతమందికి మాత్రమే పథకాలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాసరెడ్డి, నాయకులు నరసింహ చారి, వీరేశం, రవీందర్ తదితరులు ఉన్నారు.

## గఢీల పాలన అంతానికై బహుజన చైతన్య యాత్ర



**నవతెలంగాణ-గజ్వేల్**

సీఎం సొంత నియోజకవర్గం గజ్వేల్ మండలంలో వివిధ గ్రామాలను చైతన్య పరుచటకై నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బహుజన చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ బహుజన చైతన్య యాత్ర పిడిచేడ్ , అహ్మదీపూర్, సింగాటం, భూర్గుపల్లి ,దాచారం తిరిగి గజ్వేల్ చేరుకుని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మహనీయులు చాకలి ఐలమ్మ, బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళ్ళు అర్పించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని గడప గడపలో స్ఫూర్తిని నింపేల బహుజన చైతన్య యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అగ్రకుల కబంధ హస్తాల్లో బందీ ఐన బహుజనులు చైతన్యం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ ఇంచార్జి కొండనోళ్ళ నరేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి ఇంట్లో బహుజన జెండా ఎగరవేయడం కోసమే ఈ బహుజన చైతన్య యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. గజ్వేల్‌లో ఏనుగు జెండా ఎగురవేసే వరకు విశ్రమించమన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కర్ణాకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కానుగుల రామణాకర్‌లు మాట్లాడుతూ గజ్వేల్ లో అగ్రకుల పార్టీలకు దీటుగా సమాధానం చెప్పడానికే ఈ బహుజన చైతన్య యాత్ర నిర్వహించామని, బాహుజనులు సొంత గూటికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం ,కోశాధికారి మొండి కర్ణాకర్ , మైనారిటీ కన్వీనర్. అఖిల్ పాషా , మెంబెర్ కనకప్రసాద్ , కెత్తోజి వినోద్ ,వివిధ మండలాల అధ్యక్షులు, గ్రామ ,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్



**నవతెలంగాణ-చేర్యాల**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేర్యాల మండలంలో భారీ స్థాయిలో పంట నష్టం జరిగిందని,పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రోడ్లు చాలా వరకు దెబ్బ తిన్నాయని, గ్రామాల మధ్య రాకపోకలు నిలిచి పోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు చెవిటి లింగం, మస్యాల తార యాదగిరి, సందుల సురేష్, చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగే రమేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూరపాటి మధుసూదన్, కాటం శ్రీనివాస్, రంగు శంకర్ గౌడ్, బయ్య శ్రీనివాస్ గౌడ్, కూరెల్ల యాదగిరి, పచ్చిమడ్ల వెంకటయ్య, చింతల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత



**నవతెలంగాణ-మర్కుక్**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి సృజనాత్మకత కలిగి ఉంటారని కృషి ఫౌండేషన్ అదినేత చిట్నేని అమర సింహ అన్నారు. మండలంలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాల ,ప్రాథమిక పాఠశాల యూసుఫ్ ఖాన్ పల్లిలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు కృషి ఫౌండేషన్ అదినేత చిట్నేని అమర సింహ ఉచితంగా నోటు పుస్తకాలు, అభ్యసన సామాగ్రిని గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్,జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు,బీఆర్ఎస్ సీనీయర్ నాయకులు తుమ్మల కనకయ్యతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యా, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ భాగ్య బాలరాజు ,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాబు ,వార్డు సభ్యులు పరశురాం, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం బీకృష్ణ, కుమార్ యూసుఫ్ ఖాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, యువజన సంఘం సభ్యులు ,తదితరులున్నారు.

## రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది: వ్యవసాయ అధికారి మల్లేశం



**నవతెలంగాణ-మిరు దొడ్డి**

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి మల్లేశం అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో పత్తి, మొక్కజొన్న పంటలను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలంటూ, అన్నదాతలు సాగుచేసిన పంటల వివరాలను తప్పనిసరిగా ఏఈఓ ల ద్వారా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులు పంట నమోదు చేసుకోకపోతే పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతాయని వెల్లడించారు. గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రైతులు వ్యవసాయ విస్తీర్ణ అధికారుల సూచనలు పాటించి మందులను పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి నిర్మల, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, మల్లేశం పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత



**నవతెలంగాణ- మెదక్ :** రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మెదక్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో భాగంగా బుధవారం వాహన డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన వారికి బుధవారం స్థానిక మాయ గార్డెన్‌లో లర్నింగ్ లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లైసెన్స్ పొందడం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో లైసెన్సును అడ్రస్ ప్రూఫ్ గా చూపవచ్చని, ప్రమాదాలు జరిగినప్పుడు, వాహనాలు కొనుగోలు చేసే సమయంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లర్నింగ్ లైసెన్స్ పొందిన వారందరూ శాశ్వత వాహన లైసెన్స్ పొందేందుకు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజగౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ లు జయరాజ్, లక్ష్మీనారాయణ, కిషోర్, నాయకులు అశోక్, లింగారెడ్డి, సుమన్, జుబేర్, కిరణ్, సురేష్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## చేనేత కార్మికుల సంఘం నూతన కమిటీ నియామకం



**నవ తెలంగాణ-సిద్దిపేట :** రాష్ట్ర చేనేత కార్మికుల సంఘానికి నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డం రాజు, ప్రధాన కార్యదర్శిగా బింగి లక్ష్మీనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ద్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తాను ఇంతకాలం సంఘానికి సేవలు అందించానని, ఇకనుంచి కూడా సహకారం అందిస్తానని తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సంఘం యొక్క సేవలు కొనసాగుతాయని, ప్రతి చేనేత కార్మికులు వారికి సహకరించాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన సంఘం సభ్యులకు, మాజీ రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబత్తిని భద్రయ్య, లగిశెట్టి హనుమాండ్లు, మంత్రి సురేందర్, చిలువేరు బాలనర్సయ్య, కొంక రాజు, నల్లాల శ్రీనివాస్, యాదగిరి, సిరిగాది నారాయణ, గడ్డం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్



**నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**

మనోహరాబాద్ నూతన ఎస్ఐగా కరుణాకర్‌రెడ్డి తొగుట నుంచి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. అనంతరం బుదవారం రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో తామంతా పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, పోతారం ఉపసర్పంచ్ వీరేశ్, ఇమాంపురం శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి



**నవతెలంగాణ-చేగుంట**

పాడి రైతులు తమ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని, వ్యా ధుల నుంచి పశువులను కాపాడుకోవాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో బుధవారం పశువుల దావకాన వద్ద పశు వులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు తమ పశువులను ఈ సీజనల్ వ్యాధుల నుంచి రక్షించుకోవాలని, ప్రతి ఒక్కరు గాలికుంటు వ్యాధి నివారణ టీకా మందులు వేయించాలని సూచించారు. పశువులకు ఇన్సూరెన్స్ ట్యాగులను వేయించుకోవాలని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే అన్ని రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు, సిబ్బంది రామకృష్ణ, ప్రశాంత్, ఫజల్, రైతులు పాల్గొన్నారు.

## భారత జాతీయ పతాక రూపకర్త శ్రీపింగళి వెంకయ్య




**నవ తెలంగాణ- గజ్వేల్**

పింగళి వెంకయ్య 145వ జయంతి సందర్బంగా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు అవాలతో అద్భుతంగా చిత్రించి బుధవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరి ఘన నివాలు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత జాతీయ పతాకం రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య అన్నారు. ఆయన రూపొందించబడినదే మన జాతీయ పాతాకం. కృష్ణ జిల్లా పెనుమర్రు గ్రామంలో 1878 ఆగస్టు 2న జన్మించిన నిష్కలంక దేశ భక్తుడు శ్రీ పింగళి వెంకటయ్య అని ఆయన అన్నారు.

## మతిస్థిమితం లేక మహిళ అదృశ్యం



**నవ తెలంగాణ -దుబ్బాక**

మతిస్థిమితం లేక ఓ మహిళ అదృశ్యమైన ఘటన దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో బుధవారం జరిగింది. దుబ్బాక ఎస్ హెచ్ ఓ వి.గంగరాజు,9 వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వామి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డుకు చెందిన బత్తుల లింగంకు నలుగురు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.లింగం భార్య మూడేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయింది.కూలి పని చేసుకుంటూ తన చిన్న కూతురు మీనా(32)తో ఉంటున్నాడు. మీనాకు మతిస్థిమితం లేక గత ఆరేళ్లుగా మందులు వాడుతున్నారు. మంగళవారం రాత్రి తిని నిద్రపోయారు. బుధవారం ఉదయం లేచి చూసేసరికి మీన కనిపించలేదు.చుట్టుపక్కల వెతికిన దొరకలేదు.గతంలో ఓసారి ఇలాగే జరిగితే భూంపల్లి వద్ద ఉన్నది. ఈరోజు కూడా అక్కడికి వెళ్లి వెతికినా ఫలితం లేదు.మీనా తండ్రి లింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## పీర్లపల్లి దుర్గమ్మ దేవాలయానికి రూ.51 వేల విరాళం



**నవతెలంగాణ జగదేవపూర్**

జగదేవపూర్ మండలం పరిదిలోని పీర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దుర్గమ్మ దేవాలయ నిర్మాణ కమిటీ బుధవారం మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిని కలవగా ఆయన ఆలయ నిర్మాణానికి రూ.51 వేల విరాళం పీర్లపల్లి సర్పంచ్ అంకిళ్ల యాదిరెడ్డికి అందించడం జరిగింది. కలిసిన వారిలో ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, ములుగు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దుంబాల లింగారెడ్డి, నర్సాపూర్ ఎంపీటీసీ ఏనుగు రాజేందర్రెడ్డి, ఆత్మ డైరెక్టర్ మల్లారెడ్డి, వెంకటరెడ్డి, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,అనిల్ మొగిలి,సుధీర్ రెడ్డి, కొట్టాల శేఖర్ తదితరులు ఉన్నారు.

# మోడల్ బస్టాండ్ నిర్మిస్తాం

**ముట్రాజ్ పల్లిలో జంక్షన్ పనులు ప్రారంభిస్తాం**
**మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**





**నవ తెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 20వ వార్డులో పరిధిలో నిర్మిస్తున్న బస్టాండ్ పనులను వెంటనే ప్రారంభించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం సాయంత్రం బస్టాండ్ పనుల ప్రారంభమయ్యే స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. మోడల్ బస్టాండ్ నిర్మిస్తున్నామని ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నామన్నారు. అనంతరం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో ముట్రాజ్ పల్లి జంక్షన్ నిర్మాణంకై ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. జంక్షన్ అభివృద్ధిని సుందరీకరణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన సంబంధిత శాఖ అధికారులను కోరారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తు, అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు గజ్వేల్ నియోజకవర్గాన్ని 50 సంవత్సరాలు ముందుకు వెళ్ళడానికి సీఎం కేసీఆర్ ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించడం మన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శీర్ల శ్యామల మల్లేష్ యాదవ్, దుంబాల లక్ష్మి కిషన్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ కొమ్ము తిరుపతి, మున్సిపల్ అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, నాయకులు, వార్డ్ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళ కలక వ్యాప్తి ఉధృతి



**జిల్లా వ్యాప్తంగా 307 కేసులు నమోదు**
**ప్రత్యేక బృందాలతో వైద్య చికిత్సలు**
**ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి**
**జిల్లా వైద్యాధికారి చందు నాయక్**

**నవతెలంగాణ-మెదక్**

మెదక్ జిల్లాలో కళ్ళ కలక వైరస్ వ్యాప్తి ఉధృతి ఎక్కువ అవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చందు నాయక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కండ్ల కలక వ్యాప్తి చెందుతున్నందున వ్యాధిని నివారించుటకు స్కూళ్లలో, వసతి గృహాలలో కంటి పరీక్ష కోసం నేత్ర వైద్య సహాయకులతో 5 బృందాలు, ఆర్బిఎస్కే డాక్టర్లచే 6 బృందాలు, అన్ని మండలాల్లో వైద్యాధికారులతో బృందాలు తయారుచేసి అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, వసతి గృహాలలో నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంటిలో నొప్పి, వాపు రావటం, కళ్ళు ఎర్రగా మారుట, దురద రావటం, కళ్ళ నుంచి నీరుకారటం, కళ్ళు అంటుకుపోవడం, వెలుతురు చూడలేకపోవడం వంటి సమస్యలు వస్తాయన్నారు. ఇప్పటివరకు మెదక్ జిల్లాలో 307 కేసులు రావడం జరిగిందని, అందులో నర్సాపూర్ లో 121, తూప్రాన్‌లో 56, మెదక్‌లో 130 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అందరిని పరీక్షించి చికిత్స చేయడం జరిగిందని, ప్రస్తుతం అందరూ వ్యాధి తగ్గి సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. కండ్ల కలక అంటూ వ్యాధి అయినందున ఒకరి నుంచి మరొకరికి వచ్చే అవకాశం ఉందన్నారు. కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఇండ్లలో ఎవరికైనా కండ్ల కలక వచ్చినట్లయితే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికిగాని, ఆరోగ్య ఉప కేంద్రానికి గాని వెళ్లి పరీక్ష చేయించుకోవాలని సూచించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నవతెలంగాణ-కోహెడ**

మండలంలోని రాంచంద్రపూర్ గ్రామానికి చెందిన సంపంగి ఎల్లవ్వకు రూ. 18 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు, ఎమ్మె ల్యే వొడితెల సతీష్ కుమార్‌ల సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరిత్వగతిన మంజూరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ బొబ్బల కొండల్ రెడ్డి, మండల పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమిరె తిరుపతిగౌడ్, నాయకులు నోముల వికాస్ రెడ్డి, బినవేణి లక్ష్మణ్, కక్కేర్ల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ముద్దమల్ల శ్రీనివాస్, కొమిరె శంకర్, దొమ్మటి చంద్రయ్య, బోడిగే సత్తయ్య, తాళ్లపల్లి ఆంజనేయులు, గొల్లపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



**నవతెలంగాణ-తొగుట**

సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఆర్థిక సహకా రం అందుతుందని ఎంపీటీసీ కొమ్ము శరత్, రైతు బంధు మండల కన్వీనర్ బోదనం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని గణపూర్ గ్రామానికి చెందిన దొంతరమయిన మల్లవ్వ రూ.60 వేలు, అక్కం రేఖ రూ.24 వేలు,మర్పల్లి పోచగౌడ్ రూ.14 వేలు,మ్యాదరి లక్ష్మీ రూ.14 వేలు,మ్యాదరి చెంద్రవ్వ రూ.16 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన 5 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు ఆర్థిక సహకారం అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాసాని రాజి రెడ్డి,గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు భాను, నాయకులు,కార్యకర్తలు మర్పల్లి మల్లేశం గౌడ్, మర్పల్లి రాజ గౌడ్,మర్పల్లి బాలరాజు గౌడ్,చెన్నా రెడ్డి గారి రాజిరెడ్డి,మార్పల్లి కనకగౌడ్,అక్కం మల్ల య్య తదితరులు పాల్గొన్నారు.



**పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం**

పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సర్పంచ్ మంగ రేణుక నర్సింలు అన్నారు. బుధవారం మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన బి.శంకరయ్య కు రూ.18 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో బాధితులకు చెక్కును అందజేశామన్నారు.వివిధ కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ తో సహ కారం అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్ అబిద్ హుస్సేన్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంకుర్తి నర్సాగౌడ్,దాసరి గణేష్,జయాల నర్సింలు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో అండగా అంబులెన్స్ సేవలు

**నూతన 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్**



**నవతెలంగాణ-కోహెడ**

అత్యవసర పరిస్థితులలో 108 అంబులెన్స్ ప్రజలకు అండగా నిలుస్తుందని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోహెడ మండలానికి అడగగానే 30 లక్షల విలువ గల అంబులెన్స్ వాహనాన్ని మంజూరు చేసినందుకు వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రం నుంచి 15 కిలోమీటర్ల పరిధిలో ఈ అంబులెన్స్ సేవలు అందిస్తుందని, ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని కెసిఆర్ కిట్టు, ఉచితమందుల పంపిణీ, డయాగ్నొస్టిక్ సేవలు, వివిధ పరీక్షల కోసం ల్యాబ్ సౌకర్యం ఆసుపత్రులలో ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దేవేందర్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, డాక్టర్ నిమ్రా తరుణమ్, నాయకులు కొక్కుల సురేష్, జాలిగాం శంకర్, తిప్పారపు శ్రీకాంత్, తిప్పారపు నాగరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎంపీటీసీలు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



**నవతెలంగాణ-నంగునూరు**

కొత్త పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జూన్ 18 వరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు.18 నుండి 59 సంవత్సరాల రైతులు మాత్రమే అర్హులన్నారు. అలాగే ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులు ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినిని మార్చాలనుకున్న వారు క్లస్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.ఆగస్టు 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆయనతో పాటు ఎంపీటీసీ బెదురు తిరుపతి, మాజీ సర్పంచ్ కత్తుల చత్రారెడ్డి,డాకూరి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**నవ తెలంగాణ-దౌల్తాబాద్ :** రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు తెలిపారు. ముబారస్ పూర్ రైతు వేదిక పరిధిలోని శేరిపల్లి బందారం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతులు నూతనంగా రైతు బీమా చేయించుకునే అన్నదాతలు కోసం ప్రభుత్వం రైతు బీమా గడువు ఆగస్టు 5 చివరి తేదీ కావడం తో రైతులు త్వరగా ఆన్లైన్ ప్రక్రియ ద్వారా నమోదు చేసుకో వాలని ఆయన సూచించారు. దొమ్మాట రైతు వేదిక క్షేత్ర స్థాయి అధికారి సంతోష్ కుమార్, ముబారస్ పూర్ మెట్టు ప్రవీణ్, తిరుమలాపూర్ మాధవి, దౌల్తాబాద్ అంబటి రాజు గౌడ్ అధికారులు అందుబాటులో ఉన్నారని ఆయన అన్నారు. విస్తరణ అధికారి ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి సునీత గ్రామ రైతులు కంకణాల కుమార్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**తిరుమలాపూర్ సేవాసమితి**



**నవతెలంగాణ - దౌల్తాబాద్**

మండల పరిధిలోని తిరుమలా పూర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందిన చాకలి పోచయ్య, గాంధీ హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందిన పారిశుధ్య మున్సిపల్ కార్మికురాలు నీరుడి హంసవ్వ కుటుంబాలకు తిరుమలాపూర్ సేవా సమితి ఆర్థిక సాయం అందజేసింది. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని సేవా సమితి సభ్యులు రావి , నాగరాజులు తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షణ విజయవంతం చేయాలి



**నవ తెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ పట్టణంలోని సీఎంని క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ మున్సిపల్ వారు నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేక్షన్‌లో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం గజ్వేల్ లోని మున్సిపల్ సిబ్బంది వంటేరు ప్రతాపరెడ్డి స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగస్వాములు చేయడానికి ఫోన్ ద్వారా వివరాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో పల్లె ప్రగతి పట్టణ ప్రగతి ద్వారా గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా ఆరోగ్య గ్రామాలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న అవార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సీ ఓ సరిత, సంధ్య లావణ్య,సుభద్ర,శ్వేత బిఆర్ఎస్ నాయకులు గుంటూకు రాజు, అహ్మద్ తదితరులున్నారు.

## రోడ్డు పనుల నిర్మాణానికి నిధులు మంజూరు



**నవ తెలంగాణ కొండపాక**

కుకునూరుపల్లి నుంచి బొప్పాయిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పనులను నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని ఈ జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. కుకునూర్ పల్లి నుంచి బొప్పాయిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వాన్నం కావడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయాన్ని మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి ఐదు కోట్ల 80 లక్షల రూపాయలతో రోడ్డు పనులు చేయాలని చెప్పినట్టు వారు తెలిపారు. రోడ్డు పనులకు అనుమతి ఇవ్వడంతో మంత్రి హరీష్ రావుకు ఎంపీ ప్రభాకర్ రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ



**నవ తెలంగాణ-కొండపాక**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగారావు తెలిపారు. బుధవారం మండల పరిధి లోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారసా ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. యాసంగి లో వరి పంట అకాల వర్షాలకు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయారని అన్నారు. ఎకరాకు పదివేల పరిహారం ఇచ్చి ఆదుకుంటామని చెప్పిన భారసా నాయకులు ఇంతవరకు నయా పైస ఇవ్వలేదని విమర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు మరోసారి సాగుచేసిన పంటలు నష్టపోయారని వెంటనే రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే యాసంగిలో పంట నష్టపోయిన రైతులకు పరిహారంను రైతుల ఖాతల్లో జమ చేయాలన్నారు. లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దులు, భాను ప్రకాష్ ,సతీష్ పరశురాములు, అంజయ్య, చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**నవ తెలంగాణ- గజ్వేల్**

జగదేపూర్ మండలంలోని మునీగడప గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. పార్టీలో చేరిన వారి వారిలో మాజీ ఉపసర్పంచ్ తుప్ప నరసింహులు, తుప్పరాజు లింగం, తుప్ప మల్లేశం, తుప్ప నాగరాజు, తుప్ప వెంకటేశం, కృష్ణమూర్తి, దాదాపు 40 మంది పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మాజీ ఎంపిటిసి మమత భాను, మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ శ్రీహరి, పి ఏ ఎస్ ఎస్ డైరెక్టర్ గుర్రం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షించాలి



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత మానస సుభాష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలను పంపిణీ చేశారు. ప్రజలు నాటిన మొక్కల సంరక్షణకు సహకరించాలని సూచించారు. వాడలలో మొక్కలను పెంచితే ఆహ్లాదకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంద్ర భారతి జనార్దన్, ఉప సర్పంచ్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి



**నవతెలంగాణ-దుబ్బాక**

వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల వార్డు ప్రజలు జాగ్రత్త వహించాలని 20 వ వార్డు కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య సూచించారు. ఈగ,దోమల వ్యాప్తిని అరికట్టడానికి మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 20వ వార్డులో కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య అధ్వర్యంలో ఇంటింటికీ పూల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు.

## మొక్కలు పెంచుదాం-ఆరోగ్యాన్ని పంచుదాం



**నవతెలంగాణ- దుబ్బాక**

ఇంటికి రెండు మొక్కలు పెంచుదాం ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని పంచుదాం అని 9 వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల స్వామి అన్నారు. హరితహారంలో భాగంగా బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 9 వ వార్డులో కౌన్సిలర్ బత్తుల స్వామి ఆధ్వర్యంలో ఇంటికి రెండేసి చొప్పున పూల మొక్కలను పంపిణీ చేశారు.300 ఇండ్లకు గాను 600 మొక్కల్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు.వార్డు ప్రజలు తమ ఇంటి పరిసరాలలో విరివిగా మొక్కలు నాటాలని కోరారు. కో ఆప్షన్ సభ్యురాలు పెంటమ్మ,వార్డు ఇన్చార్జి మల్లేశం, ఆర్‌పిశ్రీ, మున్సిపల్ సిబ్బంది పలువురున్నారు.

## 18 వ వార్డులో మొక్కల పంపిణీ



**నవతెలంగాణ-దుబ్బాక :** దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18 వ వార్డులో మున్సిపల్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు.మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో మొక్కల్ని అధిక సంఖ్యలో నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కలకు రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలని కోరారు. మొక్కల్ని నాటడమే కాదు వాటి పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## 4వ వార్డులో మొక్కల పంపిణీ



**నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్**

హుస్నాబాద్ పట్టణంలోని నాలుగో వార్డులో బుదవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. 9వ విడత హరితహారంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేసి, సంరక్షణ చేసేలా చర్యలు చేపట్టమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ ఐలేని అనిత రెడ్డి , కమిషనర్ రాజశేఖర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్ , వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, హరితహారం సూపర్వైజర్ ప్రశాంత్, మెప్మా రిసోర్స్ పర్సన్ శోభ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ మాల కుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నవ తెలంగాణ - సిద్దిపేట :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ సిద్దిపేట మాల కుల నూతన కార్యవర్గ అధ్యక్షులుగా పిట్టల చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శులుగా మద్దెల నర్సింలు, పొనమల్ల యాదగిరి, బొమ్మల మల్లేశం, బండి శ్రీనివాస్, కోశాధికారి జక్కుల రాకేష్, ఉపాధ్యక్షులు బుర్రా ఉషయ్య, కార్యవర్గ సభ్యులు ఎర్ర రజినీకాంత్, జక్కుల అజయ్ కుమార్, సామల్ల సాయి ప్రేమ్, సభ్యులు, సామల్ల గణేష్ , పోనమల్ల పురుషోత్తం, గుజ్జరి నర్సింలు, ఉప్పరి బాలరాజ్, మెరుగు నర్సింలు ఎన్నికయ్యారు. అనంతరం వారు సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సును మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలోనే మంత్రి హరీశ్ రావు సమక్షంలో కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుందని ప్రదాన కార్యదర్శి మద్దెల నర్సింలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సాయం



**నవతెలంగాణ-జగదేవ్ పూర్**

జగదేవ్ పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందిన రాచమల్ల పోచమ్మ (75) కుటుంబానికి మండల రజక సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం పలువురు రజక సంఘం నాయకులు గ్రామంలోని మృతురాలు రాచమల్ల పోచమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 లు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ యాదగిరి, ఎడపల్లి వెంకటయ్య, రాచమల్ల శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శి రాచమల్ల సీతారాములు, అలిరాజపేట రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై మోహన్ రెడ్డికి పలువురి అభినందనలు

**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు మండలం రాజగోపాల్ పేట ఎస్సైగా భాద్యతలు చేపట్టిన మోహన్ రెడ్డిని పలువురు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సోసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ బెదురు తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ - చిన్నకోడూరు**

చిన్నకోడూరు ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుభాష్ గౌడ్ ను ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్, కిసాన్ సెల్ మండలం అధ్యక్షులు మేకల ఎల్లయ్య, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు దిలీప్ కుమార్ లు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి హరీశ్ రావును కలిసిన గజ్వేల్ బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

ప్రజలు ఏలాంటి సమస్యలు లేకుండా బంగారు తెలంగాణలో భాగస్వాములు అవ్వాలన్నదే మంత్రి హరీష్ రావు లక్ష్యమని గజ్వేల్ మున్సిపల్ పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కర్ నర్సింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిళ్ల నాగులు అన్నారు. బుధవారం వారు మంత్రి హరీశ్ రావుని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం రాష్ట్రంలోని ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు మంత్రి హరీశ్ రావు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవేందర్, తదితరులు ఉన్నారు.

## మంత్రి హరీశ్ రావుకి ధన్యవాదాలు

**నవ తెలంగాణ-సిద్దిపేట**

పట్టణంలోని 17 వ వార్డులో గత కొన్నిరోజులుగా ఉన్న 3 ఫేస్ సమస్యను మంత్రి హరీశ్ రావు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి డీఈ కి చెప్పగానే సమస్యను పరిష్కరించారని, విద్యుత్ సమస్య పరిష్కరించడం సంతోషమని బీఆర్ఎస్ వై ఉపాధ్యక్షులు మల్యాల పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు అల్లాడి వెంకటేశం, బీఆర్ఎస్ వై ప్రధాన కార్యదర్శి బైరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సహకరించాలి



**నవతెలంగాణ-సంగారెడ్డి**

జిల్లాలో పూర్తిస్థాయి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎస్పీ రమణ కుమార్ కోరారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ ఆర్ వో లు, ఏ ఈఆర్వోల తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఏర్పాటు చేసినట్లుగానే ఈసారి కూడా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తావన్నారు. ఎక్కడైనా అవసరమైనచోట అదనపు బలగాలను ఏర్పాటు చేస్తామన్నారు. భారత ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ..

సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని తెలిపారు. శాసనసభా నియోజక వర్గాల వారీగా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వేరే ప్రాంతానికి తరలించాల్సిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు, ఓటర్ల సంఖ్య ఆధారంగా ఒకే పోలింగ్ స్టేషన్ లో విలీనం అయ్యే పోలింగ్ కేంద్రాల వివరాలతో కూడిన ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా చర్చించారు. శిథిలావస్థకు చేరిన భవనాలలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను వేరేచోటికి మార్చడం జరిగిందని, 1400 పైగా ఉన్న ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, కొత్తగా ఏర్పడిన కాలనీల పరిధిలో కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, రెండు కిలోమీటర్లు అంతకంటే ఎక్కువ దూరంలో పోలింగ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాలను గుర్తిస్తూ కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 1594 పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందన్నారు.ప్రస్తుతం జిల్లాలో 1560 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో ఒకే లొకేషన్‌లో 1400 కన్నా తక్కువ ఓటర్లు ఉన్న రెండు పోలింగ్ కేంద్రాలను మ ర్జ్ చేయడానికి,36 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలను ఆమోదం కోసం ఎన్నికల సంఘానికి పంపనున్నామని తెలిపారు. మార్పులు, చేర్పులు జరిగిన పోలింగ్ కేంద్రాల గురించి ఓటర్లకు తెలిసేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. పొలిటికల్ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియామకం చేసుకుని జాబితాలు అందించాలని కోంారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు అంశాలపై ఎస్పీ, అదనపు కలెక్టర్, డిఆర్ఓ వారికి అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అశోక్ ,డిఆర్ఓ నగేష్, డీఎస్పీలు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, నియోజకవర్గ హెడ్ క్వార్టర్ తాసిల్దారులు, కలెక్టరేట్ ఏవో, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

**నవతెలంగాణ- చేగుంట**

చేగుంట మండల ముదిరాజ్ సంఘం నాయకులు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు , తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను బుధవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చేగుంట మండల ముదిరాజ్ యూత్ అధ్యక్షునిగా పులబోయిన రవికుమార్ ముదిరాజును నియమిస్తు బండప్రకాశ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం బండ ప్రకాష్‌ను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహాసభ ముదిరాజ్ సంఘం నాయకులు అల్లుడు జగన్, గోపాలకృష్ణ, గుండ్లపల్లి శ్రీనివాస్, వరలక్ష్మి ,చేగుంట మండలం ముదిరాజ్ సంఘం నాయకులు, డిష్ రాజు, చింతాల సిద్ధ రాములు, సోమ సత్యనారాయణ, బిక్షపతి, నరసింహులు, రవి, నరేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన బోరును ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**నవతెలంగాణ-ఐడిఏబొల్లారం**

మంచినీటి వసతుల కల్పనకు నూతన బోరును ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ కాలనీ, శ్రీ రాంనగర్ కాలనీల్లో (10వ వార్డు) నీటి వసతి కల్పిస్తూ బోర్లును బుధవారం ప్రారంభించారు. నీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్‌కు కాలనీవాసులుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్ శైలజా పుండరీకం, మాజీ వార్డు సభ్యులు చంద్రశేఖర్, కాలనీ వాసులు నగేష్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు పంపిణీ

**నవతెలంగాణ-నర్సాపూర్**

శివంపేట మండల పరిధిలోని పాంబండ గ్రామానికి చెందిన వడ్ల భాస్కర్, వెంకటేష్ చారి, వడ్ల ప్రభాకర్, సంతోష్ లకు చెందిన ఇండ్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా సోమవారం బాధిత కుటుం బాలకు. ఒక్కొక్కరికి నెలకు సరిపడు నిత్యవసర సరుకులను అందజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి శివు లు, గ్రామస్తులు వెంకటేష్, శేఖర్ గౌడ్ , నరసింహులు గౌడ్, వీరేష్,, నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నవతెలంగాణ-వెల్దుర్తి**

మండల పరిధిలో ఆరెగూడెం గ్రామంలో మేడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించార ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ పాల్వంచ శేఖర్ ఆధ్వర్యంలో కొనసాగింది 120 మందిని రోగగ్రస్తులకు చికిత్సలు అందజేయడం జరిగిందని డాక్టర్ ఇందిరా శృతి తెలిపారు అందులో దీర్ఘకాలికంగా జబ్బులతో బాధపడుతున్న 38 మంది మేడిసిటీ హాస్పటల్ మేడ్చల్ రెఫర్ చేయడం జరిగిందన్నారు ఉచిత ప్రయాణం సౌకర్యం ఉచిత భోజనం ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు 90 మందికి ఉచితంగా మందలను అందజేశారు.

# తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నవతెలంగాణ-మునిపల్లి**

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్ సూచించారు. తొలిమెట్టు కార్యక్రమ శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు మండల కేంద్రమైన ముని పల్లి ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న రెండ్రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతేడాది మండలంలో తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా జరిగిందని.. రాష్ట్రస్థాయిలో గుర్తింపు కావడం ఎంతో అభినందనీయమన్నారు. అందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని కితాబు ఇచ్చారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు అభివృద్ధి చెంది విద్యా ప్రమాణాలు పెరిగే అవకాశం ఉందని.. ఇందులో ఉపాధ్యాయుల బాధ్యత, పాత్ర కీలకమని గుర్తు చేశారు. తెలుగు, ఆంగ్లం మరియు గణితం విషయాల్లో ఆరు రోజుల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గత సంవత్సరం టీ ఎల్ ఎం మేళాలో రాష్ట్రస్థాయికి ఎంపికైన గోపులారం కలాన్ ప్రధానోపాధ్యాయురాలు సత్యవాణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కృష్ణయ్య, ఆయా పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు సుధాకర్,ఆరిఫ్, రిసోర్స్ పర్సన్ లు మల్లేశం సంతోషమ్మ, సాయిలు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## దత్తగిరిలో మాజీ మంత్రి పూజలు

**నవతెలంగాణ-ఝరాసంగం**

మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలకు పూర్ణాహుతి, కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. అవధూతగిరి మహారాజ్ శాలువా పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





**నవతెలంగాణ-సంగారెడ్డి**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ డి.ప్రేమ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టనట్టుగా వ్యవహరించడం సరికాదన్నారు. బంగారు తెలంగాణలో పంచాయతీ కార్మికుల కన్నీళ్లు ప్రభుత్వానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం జీతాలు చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. డీఏ, టిఏ, ఈఎస్ఐ, పిఎఫ్,స్పెషల్ అలవెన్సును చెల్లించాలన్నారు. జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షలు, గ్రాట్యుటీ రూ.20 లక్షలు చెల్లించాలన్నారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు యం.వినోద్ కుమార్, దావీ దు, కృష్ణ ,జనార్ధన్, సంజీవ్, వినయ్ కుమార్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట :** పారిశుధ్య కార్మికులు 28 రోజుల నుండి సమ్మె చేస్తున్నా.. సీఎం కేసీఆర్ పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్.సూర్యవర్మ అన్నారు. సిద్ధిపేటలో కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు లేనిది నగరాలే లేవని, నగరాల్లో ప్రజలు మం చి వాతావరణంలో ఉంటున్నారంటే.. అది పారిశుధ్య కారి ్మకుల ఘనతే అన్నారు. చెత్త చెదారం మురుగు తీయడం వల్ల గ్రామాలు శుభ్రంగా ఉంటున్నాయని, అలాంటి కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న తెలంగాణ ప్రభుత్వం, వారిని ఉద్యోగులుగా గుర్తించడం లేదని మండిపడ్డారు. కార్మికుల డిమాండ్ ను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సమ్మెను ఉధృతం చేసి, డిమాండ్‌ను సాధిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు మిద్దె ప్రసాద్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రమేష్, మైనార్టీ నాయకులు అర్షద్ పాల్గొన్నారు.



## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

**నవతెలంగాణ -నిజాంపేట**

మండలంలోని నందిగామ, నిజాంపేట్ గ్రామాలలోని పంట పొలాలను వ్యవసాయ సహాయ సంచాలకులు వసంత సుగుణ బుధవారం పరిశీలించారు. మొక్కజొన్న , పత్తి పంట నేలలో సరిపడా తేమ ఉన్నపుడే అంత రక్రషి చర్యలు చేపట్టాలన్నారు. పంటకు సరిపడా గాలి, కలుపు నియత్రిచబడుతో ందన్నారు. పంట దిగుబడికి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఇవో శ్రీలత, కావేరి, రైతులు వెంకట్‌రాంలు, నారాగౌడ్, ప్రకాష్ పాల్గొన్నారు.

## వరి పంటకు చీడపురుగు నివారణ

**నవతెలంగాణ-మెదక్‌రూరల్**

వరిపంటకు ఆశించే చీడపీడలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అగ్రికల్చర్ ఏడిఏ విజయలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని మాచవరం గ్రామ శివారులో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి పంటకు ఆశించే చీడపీడల నివారణకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజశేఖర్, రైతులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## నీటి వసతి కల్పించడంపై మున్సిపల్ చైర్మెన్‌కు కృతజ్ఞతలు

**నవతెలంగాణ-ఐడిఏబొల్లారం**



అంబేద్కర్ కాలనీకి నీటి వసతి కల్పించినందుకు మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డికి కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్టు అంబేద్కర్ కాలనీ అధ్యక్షుడు నగేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రయినేజీ, ఇతర మౌలిక సదుపాయాలు కూడా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.